The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందా రూ ౬-౦-౦ అర్ధ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	**GOLKONDA PATRIKA** HYDERABAD, Dn. M NDAY 21-5-1934 103456	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౬ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ నిజవైశాఖ శు॥ ౮ సోమవారము ౧౬-౮-౪౩ ఫ. { సంచిక ౪

సంపాదకుడు:— ... యం. బి. ... హైద్రాబాదు (దక్కన్)

థానేదారు

(ఒక కల్పితకథ)

(గంగరాజు రఘునాథరావు)

(౧)

అబ్దుల్ సలాం అమరాబాదు థానేదారు. ఈయన ఈ చోటికివచ్చి కొద్దిదినాలె అయింది. యువకుడు సాహసవంతుడు సలాం సాహెబును చూడగానె అందరు వంగివంగి సలాములు చేసేవారు అవిగ్రహాన్ని చూడగానె భయపడిపోయేవారు థానేదారంటె సామాన్యుడా? ఎందుకంటె ఏ పెద్ద అధికారికైన ప్రజలు ఇంతగౌరవము భక్తి చూపరు. ప్రజల ధనము, మానము. థానేదారు చేతిలోవుంటుంది. అందుకొరకే థానేదారు పదవికొరకుట పూర్వజన్మ పుణ్యఫలం అని అంటారు.

ఒకనాడు రెండుఝాముల సమయం. థానేదారు సాహెబు పోలీసుస్టేషనులో కూర్చొనివున్నారు. ప్రక్కన మొహరీరు కూర్చున్నాడు, కొన్ని రోజులనుండి మన థానేదారుకు ఏపనిలేనందున ఎటుతోచకుండావుంది. అందుకనె మొహరీరు వైపుచూచి, "భాయి! ఇపుడంతా చచ్చినట్లుంది. ఒక కేసులేదు, డాకోలు అసలేలేవు హత్యలులేవు. దొంగతనాలులేవు. వ్యవహారం ఈవిధంగావుంటె కొలంగడుపుట దుర్లభంగానే వుంటుంది." అని తెల్లెగా అన్నాడు.

మొహరీరు మహమ్మదుసాహెబు అతితెలివమనిషి: వడకటిమన్ను దాటింది. తాళకోయుడు బుమ్మని తిమ్మితిమ్మని బమ్మిచేయగల సమర్థుడు. థానేదారు మాటలువిని నవ్వుము, "మీరువచ్చి కొద్దికాలమే అయింది. పనివుండకపోను మీరు రాంగానె బాగాడాబు బిఠాయించారు అందువేత ఎవరికి ధైర్యం చాలుటలేదు." అని అన్నాడు.

థానే:—ఈలాటి శాంతమాత్రం బాగావుండదు. చేతులుముడ్చుకొని కూర్చుండ చేతగాదు. ఏపనో వుండాలె.

మొహ:—కొన్నిదినాలు ఓపికపట్టండి.

అంత థానేదారులేచి ఇంటికిపోయెను. ఇంతలో ఒక గొల్లవాడువచ్చి మొహరీరుకు సలాముచేసెను.

మొహ:—ఏదేవూరు?

గొల్ల:—ధర్మారెడ్డిపల్లె.

మొహ:—పేరు?

గొల్ల:—మల్లాయి.

మొహ:—ఎందుకోసం వచ్చినావు?

గొల్ల:—అయ్యా! ఏంచెప్పాలె. ధర్మారెడ్డిపటేలు బావతన్నిండు. మల్లికండ్లబడితె చంపేస్తానన్నాడు.

మొహ:—ఎందుకోసం?

గొల్ల:—ఏంలేదయ్యా! గుడాలు తీసుకుంటావని మా యెడ్లు తనగ్గింజలు కల్లంనుండితీసుకున్నాను. గొంగట్లో తవగలు చూచి బదుకతిస్కాని తన్నిండు. ఎట్లావాచినదో చూడండి. తనవద్దవుండవద్దని వెళ్ళగొట్టిండు. ఇంకోకారు అయిపోవటాని కి మూడు వెల్లున్నాయి. ఇప్పుడు వెళ్లిపోయి ఏంచెయ్యాలె. మీరేదయ విచారించి కొస్తనాకు బతుకుదెరువు కలిగించండి.

మొహ:—(ఒక జవాన్నుపిలిచి) జమాలొద్దీన్! నివిప్పుడేపోయి ధర్మారెడ్డిపటేల్ను పట్టుకురా? ఆతనివెంట గొల్లవాడు కూడా రావాలె.

గొల్లవాడు అక్కడనెవుండెను. జవాను ధర్మారెడ్డిపల్లెకుపోయెను. ఈపల్లె రెండుకోసులమీద వుంది.

(౨)

జమాలొద్దీన్ జవాను ధర్మారెడ్డిపల్లెకుచేరి పటేలును పిలిచాడు. అమీనుకచ్చేరికి పయనంకమ్మని అన్నాడు. ఊర్లో కోమటివద్దకుపోయి తిండికి సామానుఅడిగాడు.

కోమటి:—యేవూరు?

జవా:—మాది అమరాబాదు. పోలీసుదిరసు కనబడుతూలేదు?

కోమటి:—అయితె ఎందుకొచ్చినావు?

జవా:—నీకుదానితో యేంపని? బియ్యం మాలుమసాలాయిస్తావా?

కోమటి:—పటేలుచిఠీ తెచ్చినావా?

జవా:—నేనేవచ్చినాంక చిఠీస్కీ యెందుకు?

కోమటి:—నిత్యం నాకజవానువచ్చి సామానుకపీడిస్తె నేమెట్లాబతుకాలె. మొన్ననే జమేదారువచ్చి రెండురూకల నెయ్యి తీసుకున్నాడు. ఎనిమిది దినాలకింద జవానువచ్చి రెండుకుండల తవకలు అమీనుసాబు గుర్రానికని తీసుకపోయిండు. ఇట్లా రోజురోజూ యేదోఅయితె యేంచెయ్యాలె.

జవా:—అదెంతవాకెందుకు! సామాను యిస్తావా లేదా!

కోమటి:—ఇస్తెనష్టం, ఇయ్యకపోతె కష్టం పోలీసువారు యమదూతలు అని గొణుగుకొనుచు అక్కరకుబియ్యం, అయిదుతులాలనెయ్యి తగ్గరాయిచ్చెను. అంతజవాను సామగ్రి కమ్మరివానితో పట్టించుకొని కచ్చేరికి వచ్చెను. వంట మొదలు పెట్టటానికి అసలువస్తువులేదు. కోపంతో సేతుసింధిని పిలిచెను.

జవా:—పిల్లయేదిరా?

సేతు:—దొరకలేదయ్యా అందరు కమ్మినారు.

జవా:—బద్మాష్! పిల్లలేకుంటే నీబొక్క లిరుగుతాయి.

సేతు:—యేంచెయ్యాలె! వూరంతాతిరిగిన ఒకటిదొరకలేదు.

జవా:—మళ్లిపో. దొరకకుంటె యెవరిఇళ్ళల్లోనైన పట్టుకరా?

సేతు:—పోతయ్యా.

అనిచెప్పి సేతుసింధి యెవరిఇంటికిగడికెళ్లక పోయెను. వాండ్లను రమ్మనమనిఅంటె జవాను యేమంటాడోఅని ఒక కోడిపిల్లనుఇచ్చిరి. దాన్ని తెచ్చి జవానుకు యిచ్చివాడు సేతుసింధి.

భోజనముచేసి జవాను హాయిగాపండుకున్నాడు. వాలుగంటలకు థానాకుపదమని పటేల్ను పిలిచినాడు. కాని తెల్లవారి పోదామని పటేలుచెప్పి అతణ్ణిచల్లబడ[illegible] అక్కడికదే మంచిదని జవాను రాత్రి వంటసామగ్రి తెప్పించుకొని పొద్దటి కూరతోనె సరిపుచ్చుకున్నాడు.

(౩)

ధర్మారెడ్డిపటేలు జవానువెంట తెల్లవారి యేడుగంటలకు థానాకువచ్చినాడు. అక్కడ సున్నము చేతులకు జబ్బలకు పూసుకొనికూర్చున్న గొల్లవాణ్ణిచూచి నిర్ఘాంతపోయాడు. ఇక చేసేదేమున్నది. దేవుడే దిక్కనుకొని థానాలో ప్రవేశించినాడు. పటేలును చూచి మహాకోపంతో,

అమీన్:—అగొల్లోణ్ణి యెందుకు కొట్టినావ్?

పటే:—నేను కొట్టలేదు సర్కారు నిన్న తవగలొంగ తనంచేస్తె రెండు తిట్లుతిట్టి నాదగ్గర వుండవద్దని అన్నాను

అమీ:—ఆదెబ్బలుచూడు, అవే యెవరుకొట్టినార్రా?

గొల్ల:—అయ్యా! పటేలు బడితతో కొట్టినాడు, నేను అబద్ధంచెప్పితే పిండ్లవడుగండి. అంత తెలుస్తుంది.

అమీన్:—పటేలుకొట్టంగా చూసినార్రా.

సాక్షు:—అవునయ్యా! చూచినాం.

అమీన్:—అరేపటేలు అబద్ధమాడుతావ్, పైసావున్నదని గరీబులను చంపుతావా. చూడు చాలానుచేసి అదాలతుకు పంపుతాను. ముందు యిట్లాచేయకుండా బుద్ధివస్తుంది.

పటే:—సర్కారు! మీరిట్లంటె నేనేంచెప్పాలె.

అమీన్:—మళ్లి మాట్లాడుతావ్? నీకు పోలీసువాండ్ల సంగతే తెలియదు'

ఇంతలో మొహరీరువచ్చి ధర్మారెడ్డిని లోపలికి తీసుకపోయెను. అమీను వూరికె వదలువాడుకాదనియు, యేదో తాంబూలంయిచ్చి మానం కాపాడుకొని పోవుట మంచిదనియు, నచ్చచెప్పెను. అక్కడినుండి తప్పించుకొనిపోవుటకు వేరేమార్గంలేక ధర్మారెడ్డి యేబదిరూపాయిలు ఒప్పుకున్నాడు.

ధర్మారెడ్డికి అమరాబాదులో ఒక సాహుకారివుండు అతనివద్ద యేబది రూపాయిలు చేబదులుతెచ్చి అమీన్‌సాహెబుకు సమర్పించుకున్నాడు. ఇకముందిలాటిపనులు చేయవద్దని అమీన్ సాహెబు హిదాయతుయిచ్చి పటేలునేరము మాఫుచేసినాడు. ధర్మారెడ్డి విచారముఖంతో యింటికి బయలుదేరినాడు.

(౪)

పాపం ధర్మారెడ్డి రెండుఝాములకు తనపల్లెకు చేరుకున్నాడు. స్నానమాడి రెండుమెతుకులు తిన్నాడు. కాని అతడు విచార సముద్రంలో మునిగిపోయినాడు. నిష్కారణంగా థానేదారు దండుగతీసుకొనెనని. అతనికి కోపంసముద్రతరంగంవలె వస్తూవుండెను. సర్కారువారు ప్రజల కాపాడుటకై పోలీసువారిని నియమిస్తె వారలు అమాయక ప్రజల దోచుకుంటారు. పైవారికి చెప్పుకుంటె ఫలంలేదు. దేశంలో యింతా అన్యాయం జరుగుతూవున్న ప్రజలు గంభీరించివున్నారు. దీనికి కారణమేమి? అని విచారింపసాగెను. పల్లెటూరివాళ్లు బాగాచదువుకొని సర్కారువారుచేసిన కానూనులు తెలుసుకుంటె ఇట్టి అన్యాయాలు జరుగుటానికి వీలుండదని ఒక అభిప్రాయం తట్టినాది. కాని ఇది అతనిచేతిలోనిపనా? ప్రజలందరు ఏకీభవించాలె, కనుక తనకుకలిగిన అవమానంయెట్లా తీర్చుకోవాలె. రూపాయలకై అతనికి అత్యంతదు. అవమానమే అతణ్ణి బాధించి, ఆరోజురాత్రి తిండితినలేదు, పండుకోలేదు, దీర్ఘవిచారంలోనే వున్నాడు.

తెల్లవారిలేచి భార్యను పిలిచాడు. ఆమె పతివ్రత. చదువుకున్నది కాకపోయినను పెద్దలనుండిపతిసేవగూర్చి బాగా తెలిసికొన్నది. గృహకృత్యాలు సరిగా నిర్వహించేది. పతికి యెట్టిలోపం కలుగకుండా చూచేది. ధనవంతులైన సేవకున్ననూ ఆమె అన్నిపనులు చేసేది.

ధర్మా:—ఇగో యిటురా!

భార్య:—ఏమి?

ధర్మా:—నిన్నజరిగినసంగతి నీకు గుర్తుందా!

భార్య:—చాల అన్యాయం జరిగింది.

ధర్మా:—దానికి ప్రతీకారం చేయాలె.

భార్య:—ఏవిధంగా.

ధర్మా:—నేటినుండి ఆహారంమాని నేను థానేదారు మనస్సు మారువరకు వ్రతంచేస్తా.

భార్య:—ఇంత ఘోరవ్రతమా?

ధర్మా:—ఈలాటివ్రతమే పట్టి భగవత్కటాక్షంపొందాలె.

భార్య:—నేనుకూడ వ్రతంపూనుతా.

ధర్మా:—అక్కరలేదు.

భార్య:—మీరట్లనవద్దు. అది పతివ్రతధర్మం.

దానిపై ధర్మారెడ్డి యేమి మాట్లాడలేదు. ఆరోజునుండే నిరాహారవ్రతం పూనిరి ఆదంపతులు'

తెల్లవారి యీవార్త వూరంతా తెలిసింది. కొందరు ధర్మారెడ్డికి పిచ్చిలేసిందని అన్నారు. కొందరు గాంధీతత్వాని కిదిగితె లాభం కలుగుతుందాఅని అన్నారు. కొందరు యీ కలికాలంలో ఉపవాస వ్రతాలవలన వ్యవహారం పరిష్కారం అవుతుందా అని సందేహించారు. ఈవిధంగా యెవరికితోచింది వారన్నారు. కొందరు పెద్దమనుష్యులువచ్చి ఉపవాసం మానుకొమ్మని ధర్మారెడ్డికి బోధించారు. ఒకరిద్దరు అరితేరిన వ్యవహారదక్షులువచ్చి యీవిధంగా పగసాధించడం అసాధ్యమని అన్నారు. కాని మనధర్మారెడ్డి కార్యశూరుడు. తనకు సత్యంగాతోచింది ఆచరించేవాడు, ఎవరుచెప్పిన వినలేదు తనవ్రతం నిరాటంకంగా సాగించాడు. ఈవిధంగా దినాలు గడిచిపోతూనె వున్నాయి, ధర్మారెడ్డి దేహదారుఢ్యం సన్నగిల్లింది పడుకున్న చోటినుండి లేవలేకుండా అయినాడు. అయినా అతని మనోబలం తగ్గలేదు, ఊరివారంతా ఇదిచూచి దంపతులు ప్రాణత్యాగం చేస్తారని నిశ్చయపరచుకొన్నారు.

(౫)

వ్రతం ఒకవారంజరిగిపోయింది. థానేదారుకు తెల్లవారే యీవార్త తెలిసింది. కాని దీనిచే అయ్యేదేమిఅని నిశ్చింతంగావున్నాడు. వారంరోజులు కాగానె అతనికి ఆందోళన కలిగింది. అతనివలన రెండుప్రాణాలు పోతావని భయమేసింది, తనకపకీరు కలుగుతుందేమోనని విచారం కలిగింది. అందుచే ఒకరోజురాత్రి బాగా ఆలోచించినాడు. ఏమిచేయుటకు తోచలేదు. ధర్మారెడ్డిని బతిమాలుకుందామాఅని అనుకున్నాడు. దీనిచే పరువుదక్కదని మానుకున్నాడు. మళ్లి బెదిరించుదామనుకుంటె ఇది సాధ్యంకాదు. కనుక మొహరీరును విచారించి యేదైనచేసెదరే అనుకొని ఆరాత్రి రెండుగంటలకు యెట్లనో మనసు తృప్తిపరుచుకొని నిద్రపోయినాడు.

మామూలుప్రకారం థానేదారు తెల్లవారి యేనిమిదిగంటలకు కచ్చేరికివచ్చెను. ఆదివరకే మొహరీరు థానాకు వచ్చినాడు కాని కడుపునొప్పిచే మూల్గుతు వున్నాడు. అమీనుసాహెబు కచ్చేరీపనులు చూస్తూవుండగ హైదరాబాదునుండి కుమారుడు వ్రాసినవుత్తరం వచ్చింది. అందు చిన్నకుమారుడు మెంగళ్లరోగంచే బాధపడుతూవున్నాడని వార్తవుంది. ఇదిచూచి పాపం అమీనుసాహెబు ప్రాణాలు పైకిపైకే ఎగిరిపోయినావి. మొహరీరును పిలిచాడు. అతడు కడుపునొప్పిచే బాధపడుతూవున్నాడని తెలిసి స్వయంగా దగ్గరకు వెళ్లి విచారించాడు. ఇదంతా ధర్మారెడ్డికిచేసిన అన్యాయఫలితం అని మొహరీరు అన్నాడు.

అమీ:—ఏంచేస్తాం?

మొహ:—చేసేదేముంది. అతణ్ణి క్షమాపణ కోరుకొనుటమే.

అమీ:—ఎవరువెళ్లాలె!

మొహ:—నేను కదలలేకుండావున్నాను. మీరేపోయి నాతరఫునుండికూడ క్షమాపణ కోరాలె.

అమీ:—అట్లేపోతాను.

అనిచెప్పి అమీనుసాహెబు ధర్మారెడ్డిపల్లెకు పయనమయ్యాడు. వెంట యెవరులేరు. ఆ అధికార పుత్సాహంలేదు. ఆతేజంలేదు. కాంతిలేని ముఖం వేడిలేని శరీరంతో ధర్మారెడ్డిపల్లెకు చేరుకున్నాడు. గ్రామవాసులు అమీను సాహెబు వచ్చినాడని విని యెవ్వరికేమి మూడునోఅని భయపడసాగిరి. కాని పెద్దపులి పిల్లఅయినసంగతి యెవరికి తెలియదు.

౩ వ పేజి మొదటికాలము చూడుము

జాబులు

మ. రా. రా. శ్రీ. గోలకొండ. పత్రికా సంపాదకులకు:—

అయ్యా,

తమ పత్రికయొక్క గతసంచికలో "న్యాయవాది" యొకరు మనశాసనసభను విశాలపరచుటకై మన ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారను వార్తనొకదానిని పేర్కొని, ప్రస్తుత పరిస్థితులలో—పైసాపుట్టని ఈకాలమున—శాసనసభను విశాలపరచి వ్యయభారము ఎక్కువ చేయుట అంతబాగుగా కనుబడలేదని తమ అభిప్రాయమునకు ప్రకటించినారు. ఈఅభిప్రాయము నిర్హేతుకమైనది, నిరాధారమైనదికాదు; దానిని సులభముగా త్రోసివేయుటకు వీలులేదు.

వారి అభిప్రాయమునకు చూపబడిన కారణములు రెండు. మనరాజ్యమునకు ప్రధాననగరమగు హైదరాబాదులో ప్రస్తుతమొక శాసనసభగలదు, కాని శాసననిర్మాణ కార్యములో ఎక్కువభాగము ఈశాసన సభచే నిర్వర్తింపబడక ప్రభుత్వమందలి ఆయా సిరస్తాల అధికారులచే వారికితోచినపుడు చేయబడు నియమములు, గష్తీలద్వారాను, ప్రభుత్వమువారిచే దస్తూరుల్ అమల్ అనుపేరుతోను, మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానులద్వారాను పరిపూర్తి జేయబడుచున్నది. కాబట్టి శాసనసభను విశాలపరచుట అనవసరమనునది మొదటి కారణము. ఇప్పటి ఆర్థిక దుస్థితిలో శాసనసభను విశాల పరచుటచే వ్యయభార మెక్కువయగునను రెండవ కారణము మొదటిదానికి సహాయముగా నీయబడినది.

అయినను ఇపుడు శాసనసభయున్ననువానితో విచారించకనేయెన్నియో శాసనములు అమలుపరుచబడుచున్నవి కాబట్టి మనకు శాసననిర్మాణసభయే అవసరములేదనుట మంచి కోరదగిన వస్తువు ఒకటి-ఏకారణములచేతనైనను నేమి దుర్వినియోగము చేయబడుచున్నది కాబట్టి ఆవస్తువు యెంతమాత్రము అక్కఱలేదనుట యగును, అటువంటి కోరిక యెవరికి ఉండదనియే నానమ్మకము. మఱి 'న్యాయవాదిగారు'న్నారు, అట్లనుఆక్షేపణకు నిరాశవల్లనే వారు ఆవిధముగా అనియుందురని నాయూహ; వినుగువలన ఆవిధముగా విపరీతాభిప్రాయము జనించుటయు ప్రకృతివిరుద్ధముకాదు.

శాసనసభను విశాల పరచుట యనగా ప్రస్తుతము శాసనసభకుగల అధికారములను ఎక్కువచేసి స్పష్టముగా నిర్ణయించుటయని అర్థముచేయుచో ఇంకమీదట ప్రభుత్వమువారు ఎంతో అసాధారణ పరిస్థితులు— దీర్ఘాలోచనలేక వెంటనే కార్యనిర్వాహక శాఖవారు చర్యగైకొనవలసియుండు అతివిషమ పరిస్థితులు—యేర్పడిననేగాని ముందుగా శాసనసభవారి అమోదము బడయనిశాసనమును అమలుపరుచరాదను పద్ధతి ఆచరణకువచ్చును. ప్రజలు అటువంటి పద్ధతి అమలుకువచ్చుటకే ప్రయత్నము చేయవలసి యున్నది. శాసనసభలో యథార్థప్రజాప్రతినిధులు ఎన్నకొనబడు కాలము వచ్చునంతవరకు శాసనసభయొక్క గౌరవము అధికారము యిప్పటివలెనే, శాసనము అనుకూలముగా నున్నను, తగ్గియుండును. కాబట్టి ప్రభుత్వమువారు శాసనసభను విశాలపరచుటకు ఆలోచించుచున్నారనగానే ప్రజలు దానినేవిధముగా విశాలపరుచవలెను? ఏవిధముగచేసిన ఏమినష్టము అనువిషయమున తమఅభిప్రాయములను ప్రభుత్వము వారికి తెలియజేసి బహుజనాభిప్రాయము ఆదరించబడునట్లు చూచుటతగును గాని విశాలపరుచవలనే వలదుయనుట తగదు.

ఇంక ధనవిషయమై రెండవ ఆక్షేపణగలదు. నిజమైన శాసనసభా ప్రతినిధులతోగూడిన శాసన సభయొక్క విచారణ క్రిందికి పరిపాలన మంతయు వచ్చుటయనగా యావత్పరిపాలనకగు ఖర్చు అంతయు ప్రజలచేతులలో నుండునన్నమాట. అప్పుడు ప్రజలు తెలివిగల తమప్రతినిధులద్వారా యిపుడుపరిపాలనకు భారముగా తగులుచుండు అనవసర వ్యయములనెన్నిటినో తప్పించవచ్చును. అనగా శాసనసభను విశాలపరచుటచే గలుగు నష్టముకంటె ప్రభుత్వముపై శాసనసభయొక్క అధికారము యథార్థములో నున్నయగుటచేత గలుగునష్టమే యెక్కువ. సరియైన శాసనసభ యేర్పడుటచే గలుగు లాభము వెంటనేసాధ్యము గాకున్నను క్రమక్రమముగా అది లభించుటకు ప్రయత్నము ప్రజలే చేయవలసి యున్నది.

యథార్థవాది.

---

౨ వ పేజీ తరువాయి

(౬)

అమీనుసాహెబు కచ్చేరీలో కూర్చున్నాడు. నేతుకిం డీవచ్చి సలాంచేయగా ధర్మారెడ్డియింటికి తనను తోలుకపొమ్మనుమని అన్నాడు. ఇరువురు బయలుదేరినారు. చిన్నపెద్దలు అంతా అయింటిముందర గుమిగూడినారు. అమీనుసాహెబు లోపలికి కబురంపినాడు. రావమ్మనని ఒకడు వచ్చి చెప్పెను. ధర్మారెడ్డి ఆతనిభార్య కూర్చొనియున్నారు. ముందు కృష్ణవిగ్రహం వున్నది. రానేదారు ధర్మారెడ్డికి సాష్టాంగపడి సలాంచేసినాడు. తప్పు క్షమించాలె అని వేడుకున్నాడు. నూరు రూపాయలు సమర్పించాడు.

ధర్మా:—ఇదేమి? నాకు రూపాయిలెందుకు?

రానే:—మీరు తీసుకోవాలె?

ధర్మా:—మీ మనసు మారినందుకేనా సంతోషం. ఇక నావ్రతం చాలిస్తా.

రానే:—నాకుమారుడు రోగపీడితుడై నాడని వాగ్దత్తమిచ్చినావు, ఆరోగ్యం కలిగేటందుకు ప్రార్థించాలె?

ధర్మా:—సరే.

రానే:—మొహరీరు కడుపునొప్పిలో బాధపడుతూవున్నాడు. ఆతనిదిన్నీ క్షమించాలె.

ధర్మా:—సరే.

ఈవిధంగా అశీర్వచనం జరిగి రానేదారు అమరావాదుకు పోయినాడు. ధర్మారెడ్డి రానేదారు యిచ్చిన రూపాయిలతో బీదలకు అన్నదానం చేసాడు. కొన్నాళ్లకు రానేదారు, మొహరీరు ఇద్దరు బదిలీఅయిపోయినారు.

జిల్లాల వార్తలు

భువనగిరి ముసల్మానుల విజ్ఞప్తి

నల్గొండ అవ్వల్ తాలూక్దారుగారికి

నల్గొండజిల్లా అవ్వల్ తాలూక్దారగు నవాబు మలిక్ యార్ జంగు బహదర్ గారు భూమిశిస్తులకొరకై భువనగిరికి వచ్చిరి. ఆప్రాంతపు సూబేదారుగారు మే ౭ వ తేది నాడే అవ్వల్ తాలూక్దారి శిబిరముచేరుకొనిరి. భువనగిరి ముసల్మానులు నవాబ్ మలిక్ యార్ జంగు బహాదర్ గారికి మొఱపెట్టుకొనిరి. అక్కడ ఒక మసీదుకొరకై ఈయబడినభూమిని లోకల్ ఫండుయొక్క అనుమతితో ఒకవ్యక్తి దీసికొని ఆభూమిపై ఒకభవనము ను కట్టించుటకు కూడ అనుమతిని పొందియున్నాడనియు, భూమినితిరిగి మసీదుకు యిప్పించవలసినదనియు వారుకోరిరి. సూబేదారున్ను, తాలూక్దారున్ను ఆవిషమై విచారించుటకును స్వయముగా ఆ స్థలమునకు పోయి చూచుటకును మాట యిచ్చిరి.

అధికారులకు విందు

మే ౭ వ తేది నాడు భువనగిరి ఉస్మానియా క్లబ్బుయొక్క సభ్యులు అవ్వల్ తాలూక్దారు అగు నవాబ్ మలిక్ యార్ జంగు బహదర్ గారికి "అట్ హోం" ఒసంగిరి. డివిజనల్ ఆఫీసరును క్లబ్బుకార్యదర్శియునగు అబ్దుల్ ఖాదర్ గారును, సహకారసంఘముల ఇన్స్పెక్టరగు ఖ్వాజాఅహమద్ గారును స్వాగతమిచ్చి పుష్పమాలవేసిరి. తాలూక్దారుగారు ఆసమయమునకు తగినట్లు ఐకమత్యముగూర్చి ఉపన్యసించిరి.

—బులెటిన్

ధననిక్షేపములు దొరకుట

గుండు అను నతని కుమారుడగు బహారావు యింటిలోకి మూలమట్టమును త్రివ్వుచుండగా రూ ౧౦౩-౭-౩ల కల్దారున్న రూ ౭ల కల్దారుకును, రూ ౨ల హాలీకిని చిల్లరయున్న, ఒక వెండిముంతగున్న, ఒక గొలుసున్ను బైటపడెనని సైలూనునుండి వచ్చిన ఒకవార్తవలన తెలియుచున్నది.

మహారామకల్లం గ్రామములో ఎల్లయ్యా వెంకట్రామయ్య అను నతడు తనయింటిలో ఒకగోడ మూలమట్టమును త్రివ్వించుచుండగా ౧౨ రాగినాణ్యములును, ఒకబంగారు కడ్డీయును (సుమారు ౧౧౦ రూపాయల విలువగల్గియుండవచ్చును) ౭ తులముల బంగారు మార్వారి మురుగులున్ను మూడుతులముల చేతిమురుగు ఒకటియు, ౧౫౪ తులముల వెండిఅందెలున్ను ౩౦ తులముల మురుగులు, మఱికొన్ని వెండిముక్కలున్ను దొరకినవని మహబూబాబాదునుండి తెలిసినది.

—బులెటిన్

మొమినాబాదు లో దొరకిన సుమారు ౫౦౦౦౦ల విలువగల ధననిక్షేపమునుగూర్చి జిల్లా సుపర్యాపోలీసు అధికారియగు జి. డబ్ల్యు కెంట్ గారు చేయవలసిన విచారణనంతయు చేసి డైరెక్టరు జనరల్ గారికి నివేదికను పంపిరట.

క్రొత్త రెల్వేబస్సు ఏర్పాటు

ఇపుడు కాండరుకును దేవఘరుకును మధ్య రైల్వేబస్సులు నడచుచున్నవి అవి త్వరలో లాటూరువరకుగూడ ఏర్పాటుచేయబడును.

౪౦ మంది విచారణ

మినహోలుగ్రామమునకు చెందిన ౪౦ మంది ఒక హత్యాసందర్భమున పట్టుకొనబడిన సంగతియు వారిపై చాలాను చేయబడిన సంగతియు తెలిసినదేకదా. ఆ అభియోగంలో సయ్యదు ఫజల్ హుసేన్, యం ఏ యల్ యల్ బి గారి సేరస్థులపక్షమున వాదమును పూర్తి చేసిరి.

హత్యలు ! ఉపద్రవములు

[౧] అత్రాఫు బల్దా జిల్లాలో తూప్రాణి పోలీసు ఠాణాకు సంబంధించిన మౌజె పుల్ మామిడిలో రాములు అనువాడు తన వాడియైనకత్తితో మీనాబాయిఅను నామెను గొంతులో పొడిచి వెంటనే అదేఆయుధముచే తాను గూడా తనగొంతు పొడుకుకొనెను మీనాబాయి వెంటనే మరణించెను కాని రాములు యింకను బ్రతికియున్నాడు. పోలీసు విచారణ జరుగుచున్నది అని సదరు నిజామతు కొత్వాలినుంచి తెలియుచున్నది.

[౨] నాందేడుజిల్లాయందు జుభినా పోలీసు ఠాణాకు సంబంధించిన మౌజే యక్టిలో వాదియగులక్ష్మని సమ్ముఖములో పహానమయ్యా మొదలగువారలు గొడ్డలితో కొండ మొదలగు స్థలములందుకొట్టి పరుగెత్తిపోయినారు. పోలీసు విచారణ జరుగుచున్నది.

చిరుతపులితో పోట్లాడుట

నల్లగొండజిల్లా మిరియాలగూడెం తాలూకాలోచేరి మౌజే కొత్తపల్లియను గ్రామములో కీర్తిశేషులగు హాతోజుఅలీ సదరుమహాసబు పాయగారి కొమారులగు ముస్తాజు అలిఅను సైన్యాధిపతి చిరుతపులితో ౩౫ నిమిషముల కాలము చాలా మనోహరముగా పోట్లాడియుండిరి. ప్రస్తుతము వీరలు స్థాపుహాస్పటాలులో ఔషధ సేవ చేయుచున్నారు. వీరియొక్క ధైర్యస్థైర్యములకు నల్లగొండ స్థానికప్రభువులు పొగడుచు నారియొక్క ఫోటోనుతీసికొనిరి. మిస్టరు ముస్తాజు అలీగారు చిరుతపులితో పోట్లాడుటకు కారణమేమనగా కొన్నిరోజులక్రితము చిరుతపులికొత్తపల్లిలో ముగ్గురు మనుష్యులను గాయపరచియుండెను. మిస్టరు ముస్తాజుఅలీగారు తన సోదరుడగు మిస్టరు మునవ్వరుఅలి సబురిజిష్ట్రారు గారివద్దకి విందుకై వెళ్లియుండగా ఆవిషయము తెలియవచ్చెను. అప్పుడు వారలుకొందరు స్థానిక ప్రభువులగు మీర్ యఖ్బాల్ అలీఖాన్ సాహెబు మొహతమిమ్ తామీరాత్ అబ్కారి, మరియు (డాక్టరు హైవానాతు) జంతువుల డాక్టరు మొదలగువారిని తోడుచేసుకొని కొత్తపల్లి వెళ్లియుండిరి. మిస్టరు ముస్తాజుగారు అన్యాలోచనతో ఒక గోయివద్దకు వెళ్లిరి. అచ్చట చిరుతపులియుండెను. వారిదృష్టి చిరుతపులిపైపడగనె తుపాకిగుండు ప్రేల్చిరి. దీనిచే చిరుతపులి గాయపడి భూమిపై పడెను. కాని వారుఆదెబ్బను సమ్మక తిరిగి తుపాకితో మరియొక గుండు ప్రేల్చిరి. అంత చిరుతపులి మిగుల భయానకమైన కోపావేశముతోవారిపై దుమికెను. కాని వారలు దానిని లక్ష్యపెట్టక నిదానముతో ౩౫ నిమిషములకాలము దానితోపోరాడి దానిని చంపివేసిరి తామీరాతు మొహతెమీంగారి మోటారులో మిస్టరు ముస్తాజలిగారు తిర్గి నల్లగొండకువెళ్లిరి. అచట స్థానిక డాక్టరగు సివిల్ సర్జన్ డాక్టరు రియాజలీగారు యింజెక్షన్ ముఖ్య ఔషధ మిచ్చుచున్నారు.

జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలి

దక్షిణ హైదరాబాదు

దేవాసిసంస్థానములో ప్రచారము

తేది ౧౭ ఏప్రిల్ ౧౯౩౮ సం॥ నాడు శ్రీజీవరక్షా ప్రచారకమండలివారు ప్రాణిరక్షా సంస్థానముయొక్క మహాశయులైన రథిలాల్ ఇందూర్ నివాసస్థునిచే పిలువబడినందులకు దేవాస్ స్టేట్ లో పార్ద్యాఅను గ్రామమువద్ద భంస్వార్లారి యాత్రకువెళ్లిరి. అచ్చట భీజాస్ని దేవి నామముచే హెచ్చు జీవహింసజరుగును. ఉబీజాస్ని దేవిమందిరము దేవాస్ మరియు నర్సింగుగఢ్ మధ్యమున ఒక కొండపైయున్నది. అచ్చటికి నలువైపులనుండి వేలకొలది మందివత్తురు. పశువుల వ్యాపారము హెచ్చు. మేలయందు మండలివారు ప్రొద్దున తొమ్మిదివరకున్ను సాయంత్రం ౫ నుండి ౯ వరకు అనేక స్థలములయందు నగరకీర్తనమును, ఉపదేశకుల వ్యాఖ్యానములను రిపించిరి. ఇదిగాక యక్షిణిదీప సహాయముతో ఉపన్యాసములు జరుపబడినవి. దీనివల్ల హృదయములు మారినవి. దినదినము హింస తగ్గినది.

స్వారంగపురము లో మండలివారు సుంకపు అధికారి శ్రీయుత యశ్వంత్ రావ్ గడికరిగారి గృహములో కీర్తనములు, మ్యాజిక్ లాంతర్ లెక్చర్లు జరిగినవి. అలీదు మేలాలోకూడ మండలివారితో కలిసి సహాయ్యము చేసెను. అచ్చట వ్యవస్థ బాగుగానేజరిగెను. తేది ౩ మే ౧౯౩౮ కు మండలివారు తిరిగివచ్చిరి. ఈసమయము

నందు మండలివారు ఎల్లూరు గంగాళమ్మదేవి యాత్రయందు ప్రచారము చేయుచున్నారు. ఆ సంగతి మరల పత్రికలో వ్రాయగలము.

ఇట్లు
జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలి
మ్యానేజర్

వరంగల్ జిల్లావార్తలు

(స్వకీయవిలేఖరి)
వరంగల్లు ౧౬-౬-౧౯౩౪

మిత్రద్రోహము:

వరంగల్ గిర్మాజీపేట గాంజి రామచంద్రరావు మనుమడయిన మః రాః గాంజి రామారావు దేశముఖు గారు పన్నెండువందల రూప్యముల కరన్సీ నోట్లు సుమారు 15 దినముల క్రిందట బంగారపు రాజయ్య సాహుకారువద్ద అమానతు యుంచెను. కాని యేవిధమైన లిఖితపూర్వకమయిన కాగితము వ్రాయించుకోలేదు. ఈ సాహుకారు బీబీ నగరం కాపురస్థుడు. యే కారణమునుంచియో యీ వరంగలుచేరి కిరాణము దుకాణము పెట్టుకొని సుమారు 3-౪-సంవత్సరములు జరిగినది దేశముఖుగారికి వీరికి అత్యంతమైత్రి. చిల్లర సామానుగురించి సాహుకారువద్ద దేశముఖుగారు ఖాతాదారుగాయున్నారు; యేదినము అమానతుగా రూపాయలు పెట్టబడెనో ఆ దేదినము సాయంత్రము రైలుబండిలో బంగారపు రాజయ్య సికింద్రాబాదుకు వెళ్లిరి. తిరిగి 3 దినములు గడచినపిమ్మట తిన్నగా వరంగల్ చేరిరి. వచ్చిన మరునటిదినము దేశముఖుగారు తాను పెట్టిన రూపాయలు అమానతు అడిగిరి. అందుకు సాహుకారు నావద్ద రూపాయలు అమానతు పెట్టలేదనియు మీ రేనాకు సామాను యిచ్చినబాపతు (400) రూప్యములు యివ్వవలయుననియు యుత్తరము చెప్పెను. దేశముఖుగారు సామోపాయ యుక్తి ననుసరించి నల్గురు పెద్దమనుష్యులద్వారా చెప్పించిరి. కాని ఏమిసార్థకపడలేదు.

గొప్పవారిమైత్రితో గర్వించకూడదు

వరంవీర కొత్తబాజారు రామలింగస్వామి ఆలయము రామలింగస్వామి ఇలయమువద్ద మః రాః కోమరవెల్లికాశయ్య సాహుకారున్నారు. వీరికిని అగుసాల వెంకటపాపయ్యకు కొంతకాలమునుంచి సంపూర్ణమైత్రి కలిగెను. ఇంతలో ప్లేగుఉపద్రవము వల్ల పట్టణజనులు అడవులలోపోయి తిరిగి సుమారు నెలరోజులక్రిందట గ్రామంలోకి వచ్చిరి. 4-5 రోజులక్రిందట కోమరవెల్లికాశయ్యగారు అగుసాల వెంకటపాపయ్యను పిలిపించి యేమికారణమువల్లనో కాటనమర్ధన గావించినారని జనవాడుక.

వరంగలు విశల్ దేవాలయము స్టేషను రోడ్డులో యీ సంవత్సర నిజవైశాఖ శు ౧ మొదలుకొని నిజవైశాఖ శు ౫ శుక్రవారము వరకు (5) రోజులు శ్రీమచ్ఛంకరాచార్య ఆరాధకోత్సవము జరిగి బ్రాహ్మణ అన్నదానము ధారాళముగా జరుగుచు ప్రతిదినము రాత్రింబగల్లు భజనభాష్యపురాణ శ్రవణములు జరుగుచున్నవి. పామరులనే త్రికరుణానందములగాను వారు సంతోష సాగరములో మగ్నులగుచున్నారు.

తబాదిలా

మౌల్వీ అబ్దుల్ మజీయ్యతు ఖాన్ గారు (నాజం, అదాలతు జిల్లా మెదకు) గారు సెలవుమీద వెళ్ళినారు. ఇదేస్థానమునందు గలపనిని (డ్యూటీని) మౌల్వీ అహమదు మొహయుద్దీన్ సాః అన్సారి (పర్భిణి నాజం) గారికొసగిరి.

బీహారు భూకంపనిధికి సహాయము

నిజామాబాదు జిల్లాయందు మహమ్మదీయ మహాసభనుండి హాలీ రుః ౩౮___౧౦___౦ వసూలుచేవి సదరు ఖజానా జిల్లా నిజామాబాదు ద్వారా అమనర్కార్ ఆలీకి పంపనైనది.

అల్లామహాప్రభూ ఆది ద్రావిడా

ఆదిద్రావిడ దేవాలయము

నిమ్నజాతిదేవాలయములు వరంగల్లులో గత శుక్రవారము ౩౦ ఖుర్దాదు సన్ ౧౩౪౩ సంః న తాము ప్రత్యేక దేవాలయము ఏర్పాటుచేసుకొని ఆదేవాలయము పేరు అల్లామహాప్రభూ ఆదిద్రావిడా యనిపెట్టిరి. ఇతర జిల్లాలనుండి ఆదిద్రావిడ జాతులవార లందరు ఈ దేవాలయ దర్శనార్థమై యేతెంచుచున్నారు— మరియును రాపోవు పున్నమకు ఈ దేవాలయముకు ఉత్సవము చేయుదురు. దీనికై చందాకూడా వసూలు చేయ నౌచున్నది.

సర్కారి భవన నిర్మాణములు

ఔరంగాబాదు జిల్లా గంగాపురంలో (అదాలతు మున్సఫీకచహెరి) న్యాయస్థాన భవనము కట్టుటకొరకై ౯౩౬౩ రూపాయిలు మంజూరి చేయబడినవి.

నాందేడు జిల్లాలో సిర్కా గ్రామమున పోలీసు నాకాకట్టుటకై ౪౪౨౦ రూపాయిలుమంజూరు చేయబడినవి.

సంగారెడ్డియిలాకాకు సంబంధించిన కంది దగిలో జైలుఖానాలోని మరమ్మతులకై ౨౪౦ రూపాయిలున్ను రామన్నపేటలో ముసాపుర్ బంగ్లా కట్టుటమునకై ౩౨౦ రూపాయిల మంజూరు చేయబడినది.

స్థానిక వార్తలు

కీ. శే. పండిత కేశవరావుగారు

ద్వితీయ వార్షిక సభ

౧౬ తేది ౧౩౩౯ ఫ. ౨౧—౭—౩౮ సోమవారమునాడు సాయంత్రము ౬ గంటల వేళ వివేకవర్ధనీ నాటకశాలయందు ఈసభ సమావేశపరుప బడును. పండిత కేశవరావుగారి పవిత్రజీవనమును గూర్చి మహాశయులగువారి యుపన్యాసములు ఏర్పరుపబడియున్నవి.

అందరునుదయచేయ ప్రార్థన.

కాశీనాథరావు వైద్యా,
ఎం. ఏ., ఎల్ ఎల్ బి.
హైకోర్టు వకీలు.

ఉద్యోగవిషయములు

న్యాయస్థాన సభ్యులగు నవాబు నాజమయార్జంగు బహద్దరుగారికి ౧౦ రోజులు పూర్తిజీతముపైన సెలవు మంజూరి చేయబడినది.

నవాబు అహమదుయార్జంగు బహద్దరు దువ్వంతాలూక్దారు డివిజను కలబుగూరి స్థానమున మౌల్వీ మహమూదు అలీఖాన్ సా౹౹ దువ్వంతాలూక్దారు డివిజన్ గా మంజూరి చేయబడినది. కాని ప్రస్తుతము మౌల్వీ మహమూదు అలీఖాన్ సా౹౹ సెలవుమీద నున్నకారణమున కలబుగూరి డివిజన్ పయిన మౌల్వీ గులాందస్తగీరుసా౹౹ తహశీల్దారు జనగామగారు తాత్కాలికముగా నియమింపబడిరి.

మిస్టర్ యన్. దుర్గయ్యసా౹౹ తహశీల్దారు తా౹౹ మధిర ౧౫ వ తారీఖు స్న ౧౩౪౩ ఫసలీనుంచి ఒకనెల ౧౫ రోజులు పూర్తిజీతముపై సెలవుతీసుకొని యుండిరి. వీరిస్థానమున తాత్కాలికముగా మౌల్వీ అబ్దుల్ రహీంషరీఫుసా౹౹ (సెగ్దారు మహాకమే సూబేదారి వరంగల్) గారిని నియమించి యున్నారు.

నవాబు రఫీజంగు బహద్దరుగారు ౨౬ రోజులు సెలవుతో సదరు మహసటీవారి సదాఖతు తీసుకొని (న్యాయస్థానము) అదాలతుల్ ఆల్యా సిఫార్సుపొంది మహారాజా సదరు ఆజంగారిచే మంజూరి పొందిరి. ౫ ఆర్దిబెహష్తు స్న ౪౩ ఫస్లీనుండి ౯ ఆర్దిబెహష్తు స్న ౧౩౪౩ ఫస్లీవరకు మున్సరమిక్తారులేకుండగను మరియు ౧౦ ఆర్దిబెహష్తు స్న ౪౩ ఫస్లీనుంచి ౩౧ వ ఆర్దిబెహష్తు ౪౩ ఫస్లీవరకు ఆర్య గణపతిరావుగారిని అడిషన్సలైన మున్సరమాన తక్రరయ మంజూరుచేయనైనది. మౌల్వీ గులాంహుసేన్ సా౹౹ మున్సిఫ్ మహబూబాబాదు గారికి ఒక నెలరోజుల సెలవు మంజూరుచేయబడినది. ఇదేస్థానమున మౌల్వీ కమాలొద్దీన్ సా౹౹గారిని అడిషన్సలైన మంజూరి చెయనైనది. మౌల్వీ హాఫీజ్ అహమదు సా౹౹ మున్సఫు నారాయణపేటగారికి ౨౪ రోజుల సెలవు ౧౯ ఆర్దిబెహష్తు ౪౩ ఫస్లీనుంచి ౧౧ వ ఖుర్దాదు ౪౩ ఫస్లీవరకు సెలవు మంజూరిచెయబడినది. ఇదేస్థానమున మౌల్వీసయ్యదు అబ్దుల్ గఫారు సెగ్దారుగారిని మున్సరమానా మంజూరిచెయనైనది.

బల్దా మహాసభ

నిన్నటిరోజు సాయంత్రం ౫ గంటలకు బల్దాయొక్క మహాసభ అహమదు హుసేన్ సా౹౹ గారి అధిపత్యమున సమావేశము అయినది. కొన్నికొన్ని విషయములు చర్చించిన పిదప సభ ముగింపుఅయినది; రాబోవు మహాసభ ౧౭వ తేదిమంగళవారం పగలు ౪—౩౦ గంటలకు శాసన ప్రణాళిలు మహాసభవారి ఆలోచనకొరకు నియమించుటకుగాను ఏర్పరచనైనది.

ఇండ్ల మరమ్మత్తులకై ఋణములు

ఒక ప్రకటన

ఇండ్ల మరమ్మతులకు ఋణములు కోరుచుండు గవర్నమెంటు నుమాస్తాలందరును ౧౫ వ అమర్దాదు స్న ౧౩౪౩ ఫసలీ వరకు తమతమ విజ్ఞాపనాపత్రములు (పూర్తిసంగతులు నింపి) పంపుటకై ఏర్పాటుచేయవలెను. నియమిత సమయము దాటినచో వారి దరఖాస్తులు గైకొనబడవు.

రాకపోకలు

నవాబు మెహదియార్జంగు బహద్దరుగారు ౧౯ మే ౧౯౩౪ నాడు ౫—౩౦ గంటలకు రాత్రిబండిలో బేగంపేటస్టేషన్ నుండి బొంబాయి వెళ్లదలచిరి.

నవాబు సర్ హైదరు నవాజుజంగు బహద్దరుగారు౧౬ తేదిన సాయంత్రం ౫—౩౦ గంటలకు బొంబాయివెళ్లినారు. వారిని సాగనంపుటకై సర్కారి అధికారులు కొందరుండి బేగంపేట స్టేషన్ వరకు వెళ్లియుండిరి.

మౌలీఅబ్దుల్ ఖాదరు సా౹౹ (హైదరాబాదు వాయ్యయూరపుదేశమునకు ౧౧ వ తేదిసాయంత్రము ౭—౪౫ గంటలకు సైకిలుపై హైదరాబాదునుంచి బయలుదేరి ఆదేరోజురాత్రి ౧౦ గంటలవరకు సదాశివపేట చేరినారు. గంటకు ౪౦ మైళ్ల వంతున ప్రయాణముచేసిరని తెలియుచున్నది.

హైదరాబాదు మొగల్పురాలో ఒక అరబ్బువాడు ఒకఫకీరును జంబ్యాతోపొడిచిచంపెను. మాటలు మితిమీరి ఈస్థితికి వచ్చెనని తెలియుచున్నది.

శాసనసభలో రెండు స్థానములు

ఉస్మానియా గ్రాడ్యుయేట్లకోరిక

ఉస్మానియా గ్యాడ్యుయేట్లసంఘముయొక్క అర్థసంవత్సర నివేదికవలన సదరుసంఘమువారు సంస్థాన శాసనసభయందు ఉస్మానియా గ్రాడ్యుయేట్లకు రెండు స్థానములను ఒసంగ వలసినదని ప్రభుత్వమువారిని కోరినట్లు తెలిసినది.

ఇందుకు న్యాయశాఖా కార్యదర్శి గారు జవాబిచ్చిరి గదా యిపుడు మంత్రిమండలినుండి యేర్పడిన సబ్ కమిటీసంస్థాన శాసనసభను విశాలపరచి అందులో కొన్నిసంస్కరణములను ప్రవేశపెట్టువిషయమై ఆలోచించు చున్నది. కాబట్టి గ్రాడ్యుయేట్లకోరిక ఆసబ్ కమిటీకి తెలియజేయుబడినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు ఛాన్సెలరు అగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ గారు ఇదివరకొకసారి కాన్వొకేషనులో విశ్వవిద్యాలయమువారునిరుద్యోగమునకు సంబంధించిన సంస్థనొకదాని నేర్పరచిన బాగుండుననిరి. అది అవసరమనియు వారుచెప్పిరి. అయితే విశ్వవిద్యాలయాధికారులు అంత అవసరమేమియులేదని తలచుటచే నిరుద్యోగ సంస్థను స్థాపించు ప్రయత్నమే తలపెట్టబడలేదు. గ్రాడ్యుయేట్లసంఘము నగరపురోభివృద్ధికి సంబంధించిన పలువిషయములలో శ్రద్ధవహించుచు ఈమధ్య వార్డుఅధికారుల ఎన్నికలకై పోటీచేసి మొత్తము ౩౦ స్థానములలో ౨౪ స్థానములను సంపాదించెను. ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికలలోను పోటీచేయుచున్నది.

బేగంపేట గురుకులకన్యయొక్క శక్తి

౧౦ సం౹౹ల బాలిక ౩ గంటలలో ౬ మైళ్లు ఈదుట

బేగంపేటలో కన్యాగురుకులం వార్షికోత్సవమును సందర్భమున హుస్సేనుసాగరునందును (మొట్టుకొలత ౬ మైళ్లు) ఏడేండ్లలోపు బాలిక యీదెను. మొదట నల్గురుబాలికలు ప్రయత్నించిరి గాని ముగ్గురు యీదలేక నిలచిపోయిరి, కాని ప్రిన్సిపాలు శ్రీమతి తారాదేవిగారి కుమార్తె సుశీలాదేవి మూడుగంటలలో యీదగలిగెను ఆమె ఒడ్డునకురాగానే బంగారుపతకము, వెండికప్పు బహుమతిగ నొసంగబడెను.

హత్య

మద్నూరుఅను గ్రామమునందు ఒక ధనికుడను సాహుకారు చెడు తిరుగుబోతిరిగి గ్రామస్థులందరికి యిబ్బందికలుగ చేయుచుండగ గ్రామస్థులు అతని చంపిరనుకారణమున పోలీసువారు యిప్పటికి ముగ్గురిని అరెస్టుచేసిరి.

కీ. శే. కృష్ణయ్యంగారు

శ్రీవైష్ణవ కుటుంబమునకు చెందిన కృష్ణఅయ్యంగారను సుప్రసిద్ధ వకీలు మరణమునకు పరితాప సూచకముగా సికింద్రాబాదు కోర్టులన్నియు మూసివేయబడెను. చనిపోవునప్పటికి వారి వయస్సు ౭౫ సంవత్సరములు. వారు కడుదయాస్వభావులు. వారి ఉత్తరక్రియలకు అనేకులేగి వచ్చియుండిరి.

మొహర్రములో వినోదములు తగనివి

మ. ఘ. వ. ప్రభుగారి ఫర్మాను

మొహరం రోజులలో ముసల్మానులెవ్వరును వినోదములు కాగూడదనియును, సినిమాలు నాటకములు, సంగీతపు కచేరీలు మొన్నగువానికి పోరాదనియును హెచ్చరించుచు నిజాంగారు ఫర్మాను జారిచేసినారు. కర్బలాయుద్ధములో హుసేను ప్రభృతుల విషాదమరణమునకు సంస్మృతియైన మొహరము ప్రాముఖ్యమును ముసల్మానులు గుర్తించి నడుపవలెననియు హైదరాబాదు రాజ్యములోగల ముసల్మానులైనను వినోదములను వర్జించి ప్రార్థనలతో మొహరము జరుపవలెననియు శ్రీనిజాముగారి అభిప్రాయము.

నిజాముగారు కొన్నిరోజుల్లక్రిందటనే పులివేషములు మొన్నగువానిని నిషేధించియున్నారు!

ZANDU Pharmaceutical
Works Ltd. Bombay

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిల భారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింపబడినవి.

అన్ని రకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారత దేశమం దంతటను బహుళముగా వాడబడుచున్నవి.



ద్రాక్షాసవము

నరములకు బలమిచ్చు రుచిగలపానీయము శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు ఆయాసము మలబద్ధము తొలగించును. త్రాగుడుయొక్క అలవాటులను తొలగించును.

౧౫ పౌను బి. జి. రు ౨-౦-౦
౧ పౌను బి జి. రు ౧-౮-౦
౪ పౌను బి. జి. రు ౦-౧౪-౦



మలేరియా మిక్శ్చర్

చలివిడుపు జ్వరములకు గొప్పనివారిణి కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును, ప్రతిఖురాకును గుణమివ్వగలదని గ్యారంటీ నిచ్చుచుందు.

౧ బుడ్డి బి. జి. ౦-౧౩-౦
వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

కేసరీ జివన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యమును పుష్టిపరచి బలమును ఉత్సాహమును జేయును పత్యములేనిమందు క్షయ మొదలగు వ్యాధులకు అద్భుతనివారిణి.

౧ పౌను బి. జి. రు. ౫-౦-౦ ౪ పౌను బి. జి. రు. ౨-౧౨-౦ ౦।౦ పౌను బి. జి. రు. ౧-౮-౦

ఏజంట్లు:— **డోండే బ్రదర్సు** కరీంనగరు **కింగ్ అండ్ కంపెనీ** అఫ్జల్ గంజు హైదరాబాదు

సోల్ ఏజంట్లు:— ... ... **డి. జె. కారెఖ్ అండ్ కో** స్టేషనురోడ్డు, సికింద్రాబాదు.

ఆంధ్రయిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్ బందరు

స్థాపితము ౧౯౨౫

కొలది సంవత్సరములలోనే అద్భుతముగ అభివృద్ధిగాంచిన సంస్థ

౧౯౩౩ లో జరిగిన వ్యాపారము ... ౧౮౪,౨౦౦
సాలీనా అదాయము ... ... ౩ లక్షలు
భీమానిధి ... ... ౭ లక్షలు

మితవ్యయము నిర్దుష్టపరిపాలన మాకంపెనీయొక్క ముఖ్యలక్షణములు

సాలీనా చెల్లించు ప్రిమియములపై నూటికి రు ౨—౮—౦ మినహాయింపు

రద్దయినపట్టాలు బాకీలుపడిన ప్రిమియములు చెల్లించవలసిన అవసరంలేకుండగా తిరిగి అమలులోనికి తెచ్చుట మొదలగు అనేక సౌకర్యములు గలవు

మొదటి వాల్యుయేషనులోనే సాలుకు ౧౦౦౦కి రు ౧౦లు బోనసు పంచబడినది

అన్నిచోట్లను మంచికమిషనుపై పలుకుబడిగల ఏజంట్లుకావలెను

వివరములకు:— **య. మంగయ్య** బి. ఏ., బి. ఎల్. కార్యదర్శి.

గోలకొండ పత్రిక
(శ్రీభావనామ సం॥ నిజ వైశాఖ శు॥ ౮
సోమవారము

పురపాలక సంఘము

మన కర్తవ్యములు

(౨)

పురపాలక సంఘమువారు చేయవలసిన మొట్టమొదటి పని ప్రజల ఆరోగ్యము. మన నగరము యొక్క జన సంఖ్య మొత్తము ౪ లక్షల ౧౧ వేయి ౩౬౬. నగరములోని వేర్వేరు వైద్యశాలలలో చికిత్స పొందుచున్న రోగుల సంఖ్య దాదాపు నాలుగు లక్షలు. విడివిడిగా చికిత్స పొందుచున్నట్టిగాని, చికిత్సప్రాప్తమే లేనట్టిగాని జనులసంఖ్యను మిగత ౧౧ వేయి మందిలోనుండి తీసివేసినపక్షమున సంవత్సరములోని ౩౬౫ దినములును మంచి ఆరోగ్యములో నున్న అదృష్టవంతులు చాలా కొద్ది మందియే యుందురుగదా. ఎప్పుడుచూచినను ప్లేగు మొదలగు అంటువ్యాధులు మనపట్టణమున స్థిరనివాసము కలిగియే యున్నవి. మలేరియా జ్వరముతో బాధపడు రోగులులేని యిల్లు వున్నదాయని సందేహించ వలసియున్నది. ౧౩౩౦ ఫసలీలో కేవలము మలేరియా జ్వరముచేత బాధపడినపురవాసులసంఖ్య ౩౭ వేలు అని చెప్పబడుచున్నది. నగరములోని జననములసంఖ్యకంటె మరణముల సంఖ్య హెచ్చుచున్నది. ఈస్థితియొక్క బాధ్యత పురపాలకసంఘముపైన నున్నది. పారిశుద్ధ్యము బాగుగా లేకపోవుట, రోడ్లదుస్థితి, సందుగొందుల అసహ్యస్థితి, మురికికాలువల హీనస్థితి, చు మదుమూరముయొక్క అతిశయము-ఇవి యన్నియు చేరి ఎట్టివ్యాధులనైనను పుట్టించజాలును. ఈ విషయములన్నిటిని నివారణ చేయించవలసిన భారము కౌన్సిలు సభాసదులపైన ఉండగలదు. కాని ఈ విషయముల నన్నిటిని బాగుచేయు అధికారము పురపాలక సంఘముచేతిలోలేదు. ఆవిషయము విశరములు మా మొదటి వ్యాసములో తెలుపబడియున్నవి.

ఇంతవరకు దీనితో సంబంధించి యున్న ... సమస్య- భిక్షావృత్తి ... మనుష్యగణనసంఘమువారి (జన పరిగణన) ప్రకారము మన నగరమున బిచ్చగాండ్రసంఖ్య ౪ లక్షలు యున్నది. వీరిలో ననేకులు హీనములగు ... లలో అవస్థయందున్నవారు. ఇట్టిరోగులు ఇంటింటికి తిరిగి బిచ్చమెత్తుకొనుచుండుట వ్యాధులను వ్యాపింపజేయుటకు చాల ... ది. ఇట్టి బిచ్చగాండ్రు కోటి కల ... నులకు ఉండకూడదు. వీరిని ప్రత్యే కస్థలములలో నిలువయుంచుట చాల ముఖ్యమైన పని. ఇది కాక వేరుకారణములవలనగూడ భిక్షావృత్తిని నిరసింపవలసియున్నది. దీనివలన పౌరుల ఆత్మగౌరవమునకును, నెమ్మదికిని చాల భంగిము కలదు. ఇతర నగరములలో ఈవిషయమునకనిర్బంధము ... ఏర్పరుపబడి యున్నవి. మన కౌన్సిలు సభాసదులుకూడ బిచ్చమెత్తుకొను వారికి తగు జీవనమేర్పరచి ఈభిక్షావృత్తిని నగరమునుండి వెడలగొట్టుటకుగాని బిచ్చగాండ్ర సంఖ్యను చాలవరకు తగ్గించుటకుగాని కృషిచేయవలసినవారై యున్నారు.

మూడవవిషయము ప్రారంభవిద్య. ఇదియు చాల ముఖ్యమైనది. మననగరములోని బాలబాలికలు అసంఖ్యాకులుగా అజ్ఞానాంధకారమున నుంచబడుచున్నారు. నగరముయొక్క నాల్గుఅయిదు లక్షల జనసంఖ్యకు తగినన్ని ప్రారంభవిద్యాలయములు లేవు. ౬౦వేలజనసంఖ్యగల బెజవాడయందు మునిసిపాలిటి వారివి ౬౦ ప్రాథమిక పాఠశాలలు కలవట. ఆలెక్క చొప్పున చూచినచో మన హీనస్థితి వెల్లడికాగలదు. మనరాష్ట్రములో బడికిపోదగిన వయస్సుగల బాలబాలికలు నూటికి ౧౫అని లెక్క వేయబడినది. వీరిలోనుండి బడికిపోవుచున్నవారు నూటికి ౧౫ మాత్రమే అని ప్రభుత్వమువారి రిపోర్టులందున్నది. నగరమున విద్యాభిరుచి ఎక్కువగా ఉన్నదని మనము భావించినచో నూటిలో ౩౦మంది బాలబాలికలు బళ్ళయందున్నారని తలంతము. అప్పటికైనను నూరు బాల బాలికలలో ౭౦ మందిని అజ్ఞానసముద్రములో మునకలు వేయించుచు చూచుచున్నామన్న మాటయేకదా! మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో అచ్చటి పురపాలక సంఘములే బాలబాలికల ప్రారంభవిద్యాలయములను పాలించుచున్నవి. అట్టిస్థితిలో మన పురపాలక సంఘమునకు పాలనాధికారము ఏలయియ్యలేదు? కనుక మన కౌన్సిలు సభాసదులు అందోళనముచేసి విద్యాశాఖవారినుండి ఈయధికారమును లాగికొనవలయును.

ప్రారంభవిద్యతోపాటు, నగరమున గ్రంథాలయములు, పఠనమందిరములు మున్నగు విద్యాసంస్థలనుకూడ పురపాలక సంఘమువారు ఏర్పరచి పాలించవలయును. గ్రంథాలయములు, పత్రికలు ఇవి ప్రారంభవిద్యను ప్రోత్సహించుటయందు అమూల్యములను సంగతిని ప్రపంచమంతయు గ్రహించినది. మనమింకను ఈకార్యములను పురపాలక సంఘము చేతనుండుట కానము. అదేమిదురదృష్టమోకాని గ్రంథాలయములు పఠనమందిరములు ప్రభుత్వోద్యోగీయుల వలన అనుమానదృష్టితో చూడబడుచున్నవి. ఈదృష్టిని మన పురపాలకసంఘమువారు ఇకముందైనను దూరముచేయవలసి యుండును.

అటువంటి మహాపురుషుల సన్మానము బ్రిటిషుఇండియాలోని చిన్నచిన్న మునిసిపాలిటీలు, లోకల్బోండుకమిటీలు మొదలుకొని నగరపాలక సంఘములవరకు ఆయావదేశములకు వచ్చిన మహాపురుషులను నగరపక్షమున మర్యాదలు చేయుచున్నవి. ఇటి సన్మానములు నగరవాసుల వివేచనాశక్తికిని, మర్యాదకును, గుణగ్రహణపారీణతకును నిదర్శనముగా తెలుపబడుచున్నది.

కనుక పన్నులిచ్చువోటరు మంచివారిని మాత్రమే ఎన్నుకొని మననగరమునకును మన రాజ్యమునకును కీర్తివచ్చునట్లు చేయవలెను. ఏ హృదయ దౌర్బల్యమునకోలొంగి అయోగ్యులగు వారిని ఎన్నుకొంటిమేని మూడువత్సరములవరకు మనస్థితి యెప్పటివలెనే యుండగలదు. కావున వోటరుసోదరులారా! లెండు, లెండు, మేల్కొనుడు గమ్యస్థానముచేరువరకు ఉపేక్షింపకుడు.

మహకమనిజామత్ ఆబ్కారి ముల్కె సర్కారె ఆలీ

ఇష్తెహార్

దీనివల్ల తెల్యచాయటం ఏమనగా దూడు ఆబుకారి బల్దావ సికింద్రాబాదు వ మొదకు అత్రాపుబల్దా వ మహబూబునగరు లూకా భోనగీర్ వ పట్టి బీపేట రాజంపాటమాల్ తుమ్మెద. తాలూకా కామారెడ్డి వల్లారెడ్డి జిలా నిజామాబాదు, వ వర్నని, నగరములో మద్రాస్ సిస్టము జారి అయినది కావున యెవ్వార్ల యింతెజాము అద్రాసు సిస్టముపైన అయినదో ఒకవేళ లో నెంబర్లు వేయకుండ గీయుటము య్యె యెవరయిన మొగుబరి చేసినట్లుల గుబరుకు జాకేతావాకలో సగముహిసా రూపాయిలవరకు యినాముపలెయివ్వ

ఆ మొగుబిరు దరుఖాస్తు మొగుబిరి పేరు మరిన్ని గుంటిపేరు లేక సర్నెనా. టప్పాజరియాన మొహతిమిము జిలా హకమా సజామతుకు పంపవలెను. ఖాస్తులో యెన్నిరోజులనుంచి గీస్తున్న గీయుటము అయ్యెవుంటె యెన్ని య్యుది సరాహాతు చేయవలసినది మొవానిపేరు రహస్యముగా వుంచబడును తెలియచేయబడదు.

మదద్గారు నాజి

పూర్వగాథలు

—

"లక్ష్మణరాయ పరిశోధక మండలి"

—

శ్రీ శేషాద్రి రమణకవులతో కొంతవరకు శ్రీమాన్ దూపాటి శేషాచార్యులవారు మండలిపక్షమున పరిశోధన పర్యటనము సలిపి, వారుదర్శించిన పలువిధగ్రామముల వృత్తాంతములను దెలుపుచు వ్యాసము నివేదికను వ్రాసియుండిరి. ఆనివేదికలోని వృత్తాంతములు ప్రకటింపబడుచున్నవి;

బూరుగుగడ్డ

నల్లగొండ జిల్లాలోని హుజూర్‌నగర్ (పోచంపల్లె) కు పడమరగా నాలుమైళ్ళ దూరమున బూర్గుగడ్డ కలదు. భృగుమహర్షి తపస్సుచేసిన ప్రదేశమున బూరుగువృక్షములు గలిగియుండుట నీపేరువచ్చినది. ఊరికి దక్షిణమున సుమారిరువది యెకరముల వైశాల్యముగల దేవాలయమొకటియు ప్రక్కను శిథిలమగుచున్న శివాలయమును మఱియొకచోట శివాలయముయొక్క యడుగుభాగమును గలవు. ఈయాలయపు ప్రతిష్ఠవిషయమై యీక్రిందికథను జెప్పుచున్నారు.

భృగుమహర్షి తపస్సుచేసిన యాశ్రమమున నొకయాలయమునుగట్టించి ప్రతిష్ఠసల్పనుద్దేశించి తనశిష్యు నొక్కనిచేరి కొంతపరశువేదినొసంగి దీనిచే నినుమును బంగారముగ మార్చి యాకాంచనముచే బూరుగువృక్షములచేనిండిన మత్ప్రదేశమున ప్రాకారమంటప విరాజితమును దివ్యసుందరమునగు నొకయాలయమును గట్టింపుమని యాజ్ఞయొసంగెను. గురునియాజ్ఞ శిరమున ధరించి యామునిశిష్యుడా పరశువేదిని జాగరూకతగ గొనివచ్చుచు పిల్లలమఱ్ఱియను గ్రామమును జేరి యకాలమగుట నాపురపాలకులగు భేతాళరెడ్డి నాగిరెడ్డియను వారలదర్శించి వారిచేనాదరింపబడి ఆ గ్రామవాసియగు బ్రాహ్మణునియింటికి భోజనమున కంపబడిన వాడై తానుగొనివచ్చుచున్న పరశువేదిని భుజించి వచ్చువరకు జాగరూకతతో గాపాడుటకా భేతాళరెడ్డి వశముజేసి యేగెను. భేతాళరెడ్డి యావిప్రబాలకునితో నావస్తువును దనయింట గాపాడుచుండెదనని వచించి యాతడు భోజనము చేసివచ్చువరకా పరశువేది ప్రభావమును గ్రహించి తనకడ లేదని యామునిశిష్యు నిరాకరించెను. అందులకా మునిశిష్యుడు మిగులవగచి యాతని ననేకవిధముల బ్రార్థించియు బ్రయోజనముగానక వేసారి యచ్చటికి సమీప గ్రామయజమానియు నగు వస్తము బొల్లమురాజు కడకేగి సంగతినంతయు జెప్ప నాతడా భేతాళరెడ్డియొనర్చిన యక్రమమునకు చింతించి యాగ్రహోద్రేకుడై పిల్లలమఱ్ఱిపైకి దాడివెడలి భేతాళరెడ్డితో మునిశిష్యునివస్తువునొసంగవలసినది లేదేని నాతో యుద్ధమొనర్పవలసినదని మందలించెను. భేతాళరెడ్డి యాపరశువేదిచే నొకపుట్టెడు ఇనుమును బంగారముగా మార్చుకొని పరశువేది నాతనికిచ్చివేసెను.

భేతాళరెడ్డి యొసంగిన పరశువేదితో నామునిశిష్యుడు చిలుకూరున నొకదేవాలయమును గట్టించి బూరుగుగడ్డకేతెంచి యచ్చటనొక పెద్ద యాలయమునుగట్టించి యందుపదునారు మూరల నిడివిగల యనంతపద్మనాభ స్వామిని జేయించి ప్రతిష్ఠింప బ్రయత్నించుచుండ నాస్వామి స్వప్నమున బ్రత్యక్షమై కలికాలము వచ్చుచున్నది. మత్ప్రతిష్ఠ యొనరించినచో ప్రతిదిన మొక పుట్టెడుబియ్యపు మహానివేదనజరుగవలసియుండును. సరిగా జరుగక లోపముజరిగిన ప్రజారిష్టము సంభవించును. కావున నీప్రతిష్ఠను మానుకొనవలసినదని యెఱింగించి తిరోధానుడయ్యెను. అంతమేల్కాంచి పెద్దలకెఱింగించి వారియాలోచనపై చెన్నగోపీనాథు బ్రతిష్ఠనొనర్చెను. ఉత్సవవిగ్రహముల సువర్ణముచే జేయించెను. మహావైభవముతో నిత్యనైవేద్య దీపారాధనలును దివ్యోత్సవములును జరుగుచుండగా దేవకీపుత్రి దాసు కొమారుడు వస్తము బొల్లమురాజు ప్రతిదినమును పండ్రెండుగురు వైష్ణవస్వాములు భుజించినయనంతరము గాని భుజింపనను నియమముకమై వ్రతము సల్పింపుచుండెను.

ఇట్లుని రాఘవాటముగా జరుగుచుండ నొకనాడాయర్చనకు స్వాములెవ్వరును లభింపలేదు. బొల్లమురాజందులకు విచారించి వైష్ణవస్వాములభోజనానంతరముగాని భుజింపనివాడగుటనాటి కుపవసించెను. మరునాడుగూడ నభావమేతటస్థించినది ఆనాడును గూడనుపవసించి భగవధ్యానముచే కాలక్షేపమొనర్చుచుండ నిట్లుమూడుదినములు గడచెను. నాలవనాడపరాహ్ణమునకు బండ్రెండుగురు స్వాములేతెంచిరి. వారినిగాంచి బొల్లమురాజు అత్యంతానందమునువహించి పూజించెను. అతనిపూజకానందించి యాస్వాములు తమకుప్రత్యేకముగా సామగ్రినొసంగి ప్రత్యేకముగా తెరలమర్పించి బసలేర్పాటుచేయించిన వంటచేసికొందుమని యెఱింగించిరి. బొల్లమురాజటులే బసలేర్పాటుచేయించెను. స్వాములాబసలలోనికేగి తెరలు వేసికొనిరి. ఎంతసేపు చూచినను వారుభుజించి బయటికివచ్చినవారు కారు. నాలుగురోజులనుండి యుపవాసమొనర్చి బడలియున్న వాడగుటచే బొల్లమురాజు బసలోనిశ్శబ్దముగానుండుటకుగారణమారయ స్వయముగ నాతెరలనెత్తి చూచువరకు నచ్చటివారచ్చటశిలారూపముననుండిరి. అందులకచ్చెరువందుచున్న బొల్లమురాజునకా శిలావిగ్రహములలోనొకచోటునుండినీవిట్టిఘోరవ్రతమాచరింపదగదు. ప్రతిదినమును నీకుస్వాములుదొరకకపోవచ్చును. అందుకే నీభక్తికెమెచ్చి యీవిధమున బ్రత్యక్షమైతిమి. కావునమాకారగింపు సమర్పించి భుజింపవలసినది. నీవ్రతము సలక్షణముగ సాగ గలదు. అని యెఱింగించిరి.

(సశేషము)

హైదరాబాదు
బజారుధరలు

(కోడాదపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్‌గంజ)

17—5—1934

గోధుమలు:-జెలాల్య మొదలుపల్లా1కి		రు12	8
	వరకు	13	0
బియ్యము:—దొడ్డువి	మొ	11	0
నానకరాంలు కొత్తవి	మొ	11	8
	వరకు	12	0
డిటో	పాతవి	13	0
	వరకు	13	8
,, క్రిచిసాంబారులు	కొత్తవి,,	12	8
	వరకు	12	12
డిటో	పాతవి	14	8
,, రామసాగరాలు	కొత్తవి	11	4
డిటో	పాతవి	11	0
కందులు	పెద్దవి	10	12
	చిన్నవి	10	0
కందిపప్పు	పెద్దది మొ	14	8
	వరకు	14	12
	చిన్నవి	14	8
	వరకు	14	12
పచ్చపెసలు		8	12
	వరకు	9	0
పెసలపప్పు		14	0
నల్లపెసలు		6	0
మినుములు		8	4
మినప పప్పు		14	0
ఉలవలు		4	8
జొన్నలు		9	0
శిరిసెనగలు		12	0
వుప్పు		11	12
తవుడు		3	4
పత్తిగింజలు	మొ	6	0
అలచందలు		8	0
అనుములు		6	8
బటానాలు		7	4
బెల్లము		19	0
ఎఱ్ఱచక్కెర		18	0
	వరకు	19	0
వేరుసెనగగింజలు	చిన్నవి మొ	9	4
పసుపు		14	0
	వరకు	14	0
మిరపకాయలు	మొదలు ,,	60	0
	వరకు ,,	70	0
చింతపండు	మొ	9	0
మెంతులు మంచివి 16 సేర్లకు		1	12
	వరకు	1	10
అల్లం 12 సేర్లకు	మొదలు	1	4
	వరకు	1	8
వేరుసెనగనూనె	తు 12 కి	2	6
నెయ్యి	తు 40కి	45	0
	వరకు	46	0
తెల్లగడ్డలు	మొ తు 12 కి	1	8
	వరకు	1	12
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొ	3	8
	వరకు	4	0
మద్రాసు చక్కెర	దొడ్డుది	13	10
	వరకు	13	10
సెనగలు	మొ	11	4
సెనగపప్పు	మొ	14	0

గాంధి మహాత్ముని జయము

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశము

శాసనోల్లంఘన విరామము ఆమోదింపబడుట

బొంబాయిలో అక్టోబరులో కాంగ్రెసు మహాసభ

ఆలిండియా కాంగ్రెసు కమిటీసభ

ఆలిండియాలో కాంగ్రెసు కమిటీసభ పాట్నాలో మే ౧౮ నాడు సింహ యిక్స్టెన్సు ఆవరణలో వేయబడిన విశాలమగు పర్ణశాలలో ప్రారంభమయ్యెను. సాయంకాలము ౪గంటలకు వర్షము కురిసినందున చాల చల్లగానుండెను.

ప్రేక్షకుల టిక్కెట్లకు 2 మొదలు 30 రూపాయిలవరకును ధర నిర్ణయింపబడినది పెక్కువందలమంది ప్రేక్షకులు టిక్కెట్లను కొనిరి. సభాశాల ప్రేక్షకులతో నిండిపోయినది.

అందరును ఖద్దరు బట్టలను ఖద్దరు టోపీలను ధరించి వచ్చిరి సభ్యుల ఉత్సాహము పెనుకటి ఉచ్ఛస్థితిని స్మరణకు తెచ్చినది. కాంగ్రెసు సంఘములు రద్దుచేయబడినను కాంగ్రెసువారి అధికారమును [illegible] అంతరించినదని ప్రకటింపబడినను యింత [illegible] సభను జరిపినను ఇంత అధికమగు నుత్సాహము [illegible] డియగుట చాల ఆశ్చర్యకరముగానే యుండెను.

ఆరుగంటల 15 నిముషములకు మహాత్మ గాంధి.పండిత మదనమోహన మాలవ్యా, సేటు జమ్నాలాలు బజాజుగార్లు మున్నగువారు సభకువచ్చిరి. వీరు [illegible] సరోజనీదేవి. మౌలానా అబ్దులుకలాం ఆజదు, బాబు రాజేంద్రప్రసాదు, డాక్టరు అనార్జ్, భూలాభాయి దేశాయి, అగాతాహారిసను కన్య, మూరియలు లెస్టరుకన్య. శ్రీమతి కమలా నెహ్రూ, శ్రీమతి లీలావతిమున్షి, శ్రీమతి ఉమా నెహ్రూ, షేర్వానీ, మౌల్వీ అహమదుసయ్యదు, కే. ఎఫ్ నారిమను, ఎం. ఎస్. అణేగార్లు మున్నగువారు వేదికపై నాసీనులైరి.

కాంగ్రెసు మహాసభ కధ్యక్షులుగానున్న వారందరిలో ను పండితమాలవ్యాగారు భీష్ములగుటచే మాలవ్యాగారినే అధ్యక్షునిగా నెన్నుకొనిరి. హర్షధ్వనుల మిన్నుముట్టుచుండ మాలవ్యాగారగ్రాసనమ నధిష్ఠించిరి.

„జె. ఎం సేనుగుప్త. విఠలభాయి. పటేలు (ఎక్సుజనరలు సెక్రటరీ). సర్ శంకరునాయరు (ఎక్సు ప్రెసిడెంటు), హస్సనుయిమాం [డిటో], ఎ. రంగస్వామయ్యంగారు (ఎక్సు జనరలు సెక్రెటరీ) పూంజభాయి [గుజరాతు] లలితమోహనదాసు బెంగాలు). లక్ష్మీధరశర్మ (అసాం), ఏ. కే, గులాం జిలాని (బెంగాలు) శ్యామలాలు నెహ్రూ (సంయుక్త.), సయ్యదు జహూరలు మాస్సను హుస్మి (ఘుగలుపూరు), గోష్ఠల కృష్ణరాయి (పూర్ణియా, పాల్సేకరు (చింద్వారా)గార్ల మరణములకీ సభవారు చింతించు వారి కుటుంబములకు సానుభూతి తెల్పుచున్నారు” అను తీర్మానము మాలవ్యాగారుపపాదించిరి సభ్యులందరును లేచి నిలిచి మౌనముతో నామోదించిరి.

„గాంధి మహాత్ముడు 1934 ఏప్రిల్ 7 వ తేదిని సత్యాగ్రహము [illegible] ప్రకటనను యీసభవారు ఆమోదించుచున్నారు” అను తీర్మానము డాక్టరు అన్సారీగారుపాదించిరి.

[illegible] డాక్టరు అన్సారీగారు ౧౭ నాడు ప్రస్తావించిన [illegible] గాంధిమహాత్ము[illegible] ఒక గంటసేపు హిందీభాషలో దీర్ఘోపన్యాస[illegible].

పిమ్మట అన్సారీగారి తీర్మానము [illegible] అత్యధిక సంఖ్యాకులచే నామోదింపబడెను. ఈ తీర్మానమును గూర్చి నాలుగు గంటలసేపు చర్చజరిగినది. కొన్ని సవరణలు త్రోసివేయబడెను. కొన్ని ఉపసంహరించుకొనబడెను.

గాంధి మహాత్ముడుపన్యసించినపిమ్మట పండిత మాలవ్యాగారు [illegible] తరువాత మోషన్లు [illegible] అన్సారీగారు [illegible] తీర్మానము నెగ్గదని మాలవ్యాగారు ప్రకటించిరి. మహాత్ముడు తప్ప కాంగ్రెసువారందరును సత్యాగ్రహము [illegible] ను తీర్మానము నెగ్గినది.

భావి కాంగ్రెసు సమావేశ స్థలము

కాంగ్రెసు వర్కింగు కమిటీవారు వచ్చే కాంగ్రెసు సమావేశము బొంబాయిలో అక్టోబరు మొదటివారమున జరుప నిశ్చయించిరి.

కాంగ్రెసుయొక్క పార్లమెంటరీ వ్యవహారములు అవసరముగా ఆసెంబ్లీ ఎన్నికలు జరుపుటకు మున్నగు వ్యవహారములు చూచుటకు 25 గురు గల ఒక ఉపసంఘమును కాంగ్రెసు నియమించును.

స్వరాజ్యపార్టీ ప్రత్యేకపార్టీగా నుండదు

కాంగ్రెసులో స్వరాజ్యపార్టీ స్వతంత్రపక్షముగా నుండకూడదు కాంగ్రెసువారే పరిపాలనశాఖ నేర్పరచి దానిద్వారా శాసనసభల ఎన్నికలను పరిశీలించెదరు. ఈ శాఖా సంఘమున స్వరాజ్యపార్టీసభ్యులు హెచ్చుగా నుండగలిరని తెలియుచున్నది.

అక్టోబరునెల మొదటివారమున బొంబాయిలో కాంగ్రెసు మహాసభను జరుపుటకు కాంగ్రెసు కార్యసంఘమువారు నిశ్చయించిరి.



గాంధి మహాత్ముడు

కాంగ్రెసు సోషలిస్టుల మహాసభ

మే 17 వ తేది ఉదయము పాట్నాయందలి అంజుమాన్ ఇస్లామియాహాలులో అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు మహాసభ సమావేశమైనది. కాశీవిద్యాపీఠమునకు చెందిన ఆచార్య నరేంద్రదేవుగారు అధ్యక్షత వహించిరి.

దేశమందలి వివిధ ప్రాంతముల నుండియు వచ్చినవారు మొత్తము 100 మంది ప్రతినిధులు సభకు హాజరైరి. సంయుక్తరాష్ట్ర ప్రతినిధు లధిక సంఖ్యాకులు వచ్చిరి. బొంబాయి ప్రతినిధులు [illegible] బెంగాలు [illegible] 20 మంది ప్రతినిధు[illegible].

[illegible] మహారాష్ట్ర [illegible] పోఫకర్ చారిహాదు సభ్యుల[illegible] ప్రసన్నించిరి.

[illegible]

తీర్మానములు

పాట్నాయందు సమావేశమైన సోషలిస్టులు గావించిన తీర్మానములలో ముఖ్యాంశములు కొన్ని వివరింపబడుచున్నవి.

శాసన సభాప్రవేశమును నిరసించుచు లాహోరుకాంగ్రెసు తీర్మానించియుండెను. ఇప్పుడా తీర్మానమును భారత కాంగ్రెసువారే రద్దుచేయగలరు.

అఖిలభారత సోషలిస్టుల సంఘస్థాపన చేసి దానితరపున ప్రతిజిల్లా గ్రామాదులలో సంఘముల నేర్పరచుటకు ఏర్పాట్లు నిర్ణయించబడెను. సోషలిస్టు అభిప్రాయములకు సహాయభూతుడుగానుండు జవహర్లాలుగారి ప్రశంస చేయబడెను.

బొంబాయిలో యిపుడు సమ్మెకట్టి నానాకష్టములపడుచున్న పనివాండ్రయెడల సానుభూతియు వారిని బాధించు పోలీసులగూర్చి ద్వేషమును తీర్మానింపబడెను.

స్వరాజ్యపార్టీ ప్రత్యేకసంస్థగా నుండరాదు. కాంగ్రెసే శాసనసభ కార్యములకుగూడ అధికారము వహించవలెను.

కాంగ్రెసువారు సోషలిస్టు సూత్రములపై యేర్పడిన రాజ్యమును సాధించుటకై యత్నించవలెను. స్వరాజ్యము వచ్చినపిమ్మట దరిద్రులపై ధనికులకు అధికారము లేకుండునట్లు చూడవలెను. రాజ్యాధికారము కార్మికులయొక్కయు పనివాండ్రయొక్కయు వశమునయుండవలెను. అను నిట్టిసోషలిస్టు విధానము వివరింపబడెను.

కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానములు

మే ౨౦ వ తేదినాడు ఉదయము జరిగిన కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశములో క్రింది తీర్మానము లామోదింపబడినవి:—

౧ బొంబాయిలోను, షోలాపూరులోను, నాగపూరులోను. ఢిల్లీలోను, ఇంకను ఇతర ప్రదేశములలోను సమ్మెకట్టిన గుడ్డల మిల్లులపనివాండ్రయొక్క బాధలను ఈవర్కింగు కమిటీ మనస్సుకు దెచ్చుకొని పనివాండ్రపై దయిదలచుచున్నది. మిల్లు యజమానులు సమ్మెదారులను సంతృప్తిపరచుటకై త్వరలో చర్యదీసికొని వారితో ఏదోయొక న్యాయమైన పరిష్కారమును కుదుర్చుకొనగలరని ఈ వర్కింగు కమిటీ ఆశించుచున్నది.

[౨] ఏప్రిలు 7 వ తేదినాడు గావించిన ప్రకటనలో శాసనోల్లంఘన విరామమును గూర్చి మహాత్ముడొసగిన సలహాను అంగీకరించుచు అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు గావించిన తీర్మానమును అందరును గమనించవలసినదిగ ఈ వర్కింగు కమిటీ కోరుచు కాంగ్రెసువారు లందరును దానిననుసరింపవలయునని విధించుచున్నది.

[౩] ౧౯౩౩ జూలైలో పూనాలో అప్పటి ఆక్టింగు అధ్యక్షునిచే జారీచేయబడిన ఉత్తరువులను మార్చిన ప్రకారము, కాంగ్రెసువారలందరును సాధారణమైన కాంగ్రెసు పనులను నిర్వర్తించుటకుగాను కాంగ్రెసు కమిటీల నన్నిటిని ఏర్పాటుచేయవలెను.

[౪] కాంగ్రెసు సంఘములన్నియు సభ్యులను చేర్చుకొని వివిధములగు కమిటీలకు ఎన్నికలను ౧౯౩౪ జూలై ౩౧ తేదిలోగా పూర్తిచేయవలెను. క్రొత్తగా ఏర్పడిన [illegible] ప్రాంతీయ సంఘములు అహ్వాన సంఘసభ్యులను, రాబోవు భారతజాతీయ కాంగ్రెసు సమావేశమునకు అధ్యక్షత వహించుటకై తగినవారి పేరులను సెప్టెంబరు ౧ లోగా సూచింపవలెను.

[౫] సేట్ జమ్నాలాలు బజాజుగారు వర్కింగుకమిటీ అధ్యక్షులుగాపనిచేయుచురాబోవు కాంగ్రెసు సమావేశము వరకు అధ్యక్షుని అధికారములన్నిటిని ఉపయోగించగలరు.

[౬] కాంగ్రెసు కమిటీలను ఏర్పాటు చేయవలసినపని ఈక్రిందివారికి క్రమముగా క్రింద దెలుపబడిన స్థలములలో వర్కింగు కమిటీ తరఫున సంపూర్ణాధికారముతో అప్పగించబడినది

[క] బెంగాలు, అస్సాము, బహారు, ఒరిస్సా — అణే

[ఖ] బీహారు — బాబు రాజేంద్రప్రసాదు

[గ] సంయుక్త రాష్ట్రములు — గోవిందవల్లభపంత్, మోహనలాల్ సక్సేనా, పురుషోత్తందాస్ టాండన్

[ఘ] ఢిల్లీ, పంజాబు, సరిహద్దురాష్ట్రము — సర్దార్ సర్దుల్ సింగ్ కావీశర్

[ఙ] రాజపుటానా — డాక్టర్ మహమూద్.

[చ] మధ్యరాష్ట్రము (హిందూస్థాని) — సేట్ గో[illegible]

[ఛ] మధ్యరాష్ట్రము [మరాఠీ] — అభ్యంకర్.

మరల మహాత్ముని సత్యాగ్రహ ప్రారంభము

కరాచీలో దొంగ ప్రకటనలు

"మహాత్ముడు మరల త్వరలోనే సత్యాగ్రహమును ప్రారంభించును గాన మీరందరును సాయుధులై సర్వసిద్ధముగా నుండుడు" అని కరాచీలో దేశభాషలలో చాలచోట్ల నెవరో నుద్దముక్కలతో వ్రాసిరి. పోలీసువారు వాకబు చేయుచున్నారు.

హరిజనుల ఇండ్ల నిర్మాణమునకు

హరిజనులకును సవర్ణులకును కొట్లాట

ఢిల్లీకి జేరువనున్న గ్రామములలో హరిజనులు స్థిరముగా నుండు యిండ్లను కట్టుకొనకబోగా సవర్ణులు అభ్యంతర పెట్టుచున్నారు. వారము రోజులక్రితము బిజవాసను గ్రామమున గ్రామపు ఉమ్మడిభూమిలో నొక హరిజనుడు యిల్లుకట్టుకొనబోగా సవర్ణులడ్డుపెట్టిరి. అతడు దావా చేసెను.

హాజిపుగరు గ్రామమున నొక హరిజనుడు యిల్లు కట్టుకొనుటకు పునాదులను త్రవ్వించుచుండగా లంబార్దారులు వచ్చి అతనినికొట్టిరి. అపుడు హరిజనులందరు నతనికి తోడ్పడిరి. సవర్ణులకును హరిజనులకును కొట్లాట జరిగినది. రెండు తెగలవారికిని గాయములు తగిలినవి. పోలీసువారు విచారణ చేయుచున్నారు.

మహాత్ముని ఉత్కళ సంచారము

పాట్నాలో పనిముగియగానే మహాత్ముడు మరల ఉత్కళమువెళ్లి అచట జూను నెల పదవతేదీవరకును కాలినడకను సంచారముచేయును. కటకు; కేంద్రవర, ఇందుపూరు, జయపూరు, భద్రకు, బాలసోరు మున్నగుస్థలములకు వెళ్లును. ఆ రోజులలో ౧౫౦ మైళ్లు సంచారము చేయును. ౨౦ వ తేదీ ఉదయమున పాట్నానుండి సీల్దాఎక్స్‌ప్రెసులో బయలుదేరును. త్రెయిను సాయంకాలము నాలుగు గంటలకు సీల్దాస్టేషనుకు చేరును. అచట మహాత్ముడు బహిరంగసభలో ఉపన్యసించి మరల అదే రైలులోనే ఖరగపూరుమీదుగా కటకుజిల్లాలో భైరీస్టేషనుకు ౨౦ వతేది రాత్రి ౩ గంటలకుచేరి అచటదిగును. ౨౧ వతేదీ మౌనవ్రతము పూనును. ౨౨ వ తేదీ పత్రికకు వ్రాయును గాన యీరెండురోజులలో భైరీస్టేషనుకు మూడుమైళ్లు దూరమునను నున్న చంపాపూరు గ్రామమునందలి ఆశ్రమములో మహాత్ముడు విశ్రాంతిగొనును. పిమ్మట ౨౨ వతేదీ సాయంకాలమచటనుండి కాలినడకను బయలుదేరి ౫ మైళ్లు దూరమునను నున్న కేంద్రవర గ్రామమునకు వెళ్లును.

మహాత్ముడు కలకత్తాకు రాకతప్పదని విధను చంద్రరాయిగారు పట్టుపట్టుటచే జూను నెల ౧౫ వ తేదీ పిమ్మట కలకత్తా వెళ్లుటకు మహాత్ముడంగీకరించెను. అచట మూడునాలుగు రోజులుండి హరిజనులకును రాజకీయములకును సంబంధించిన విషయములనుగూర్చి బెంగాలులో కాంగ్రెసు నాయకులతో మహాత్ముడు సంభాషించునని రూఢిగా తెలిసినది.

శ్రీమతి కస్తూరిబాయి విడుదల

శ్రీమతి కస్తూరిభాయి గాంధిగారు మే ౧౬ సాయంకాలము పూనా జెయిలునుండి శిక్షాకాలము పూర్తికాకమునుపే విడుదల చేయబడినది. మే ౧౭నాడు మహాత్మునకు తంతివార్త నిచ్చెను.

విప్లవోద్యమ ప్రాబల్యము

మొన్నటివాడు షిలాంగులో అస్సాం రాష్ట్రమున ప్రబలుచున్న విప్లవాందోళన ఉద్యమమును అణచివేయుటలో ప్రభుత్వమునకు చేయూత నొసంగవలెనని అస్సాం ప్రజలకు ముఖ్యముగా హిందువులకు అస్సాంగవర్నరుగారు విన్నపము ప్రకటించిరి. అస్సాంక్రిమినలు లాసవరణ చట్టమును శగుజాగరూకతతో రాష్ట్రమున అమలునందుంచెదమని ప్రభుత్వము వారు ప్రజలకు అభయహస్తమిచ్చిరి.

బాలురు, బాలికలు విప్లవాందోళన ఉద్యమమునకు లోబడకుండునటులు తగుశ్రద్ధ వహింపవలెనని ప్రభుత్వప్రకటన ప్రజలకు హెచ్చరిక గావించుచున్నది. చిన్నవయస్కులను తమవలలో బడవైచుకొనుటకు ఇతరప్రాంతములనుండి వచ్చినవారివిషయమై వెంటనే జిల్లాఅధికారులకు తెలియజేయుచుండవలెనని ప్రభుత్వమువారు ప్రజలకు విన్నవించిరి.

బెంగాలుగవర్నరు హత్యాయత్నముతో సంబంధము కలదని ఆరెస్టుచేయబడిన కవిరాజేంద్ర విద్యాభూషణుగారు మే ౨౩ వ తేదీవరకు కలకత్తా మేజిస్ట్రీటుఉత్తరువు వలన రిమాండులో నుంచబడిరి. ఈ సందర్భముననే ఆరెస్టుచేయబడిన పూర్ణేందు నారాయణసేన్‌గారిని ౨౧౦౦ రూ॥ల జామీనుమీద విడుదలచేయుట కుత్తరువు చేయబడెను.

ఏలూరులో మార్చినెలలో ౫ గురు ఎర్రగుడ్డపేలికల ధరించి భగత్సింగుదినము జరిపిరని ప్రెస్సు అక్టుక్రింద వారికి ఆరుమాసములు శిక్షింపబడిరి. నిందితుల తరపున హైకోర్టునందు రివిజన్ దాఖలు చేయబడెను. హైకోర్టువారు రివిజన్ పిటీషను అంగీకరించి నిందితులకు జామీను నొసంగుటచే వారందరు రాజమండ్రి సెంట్రలు జైలునుండి విడుదలై మే ౧౬ నాడు ఇచటకు వచ్చియుండిరి.

బెంగాలు గవర్నరును చంపుటకు ప్రయత్నించిన యువతి ఇంటికి (డార్జిలింగునందు) ముందు వచ్చి పోయినట్లనుమానపడి ఆమెవలె ఆవేషమువ్యాసమున్న ఆమెను అరెస్టుచేసిరి. హత్యాప్రయత్నము తరువాత ఈమె వెంటబడకనను కనబడలేదు.

ఢక్కా, చిటగాంగులలో బ్రాడ్‌కాస్టింగు స్టేషనులను సెప్టెంబరులోపుగా స్థాపించుటకై ఆలోచనలు జరుగుచున్నవి. గ్రామప్రజలకు అరాజకోద్యమమువలన నష్టములను బోధించుటయే ఇట్లు చేయుటలోగల ముఖ్యోద్దేశమని తెలియుచున్నది.

ఒక బాంబుకేసులో అపరాధియగు కానకింకరుగారికి ఆశ్రయమిచ్చిన నతనిపైనను, అతనిభార్యపైనను, ఇద్దరు కూతుళ్లపైనను చిటగాంగు ప్రత్యేక మేజిస్ట్రీటగు ఎస్. ఎస్. రాయిగారు నిందారోపణల తయారుచేసిరి.

ఇన్నాళ్లు కనబడకుండనున్న సుశీలాదేవిగారిపై క్రిమినలు లా అమెండుమెంటు చట్టము, ఆయుధ చట్టముల క్రింద రివాల్వరుంచుకొన్నందులకు కేసుపెట్టిరి.

బంకిపూరు వాస్తవ్యులగు భూదర్ చంద్ర మైత్రగారిని అరలుగల రివాల్వరును, ౧౮ మందుగుండ్లను కలిగియున్నందులకై ఆరెస్టుచేసిరి.

అమరేంద్రనాథ్, రతీంద్రకుమారు బోసు, సుశీలకుమారు బోసు గార్లను బెంగాలు గవర్నరు ప్రాణాపహరణ ప్రయత్నముతో సంబంధముగలదను అనుమానముపై నరెస్టుచేయబడిరి. కేసు విచారణ పూర్తియగునంతవరకు డార్జిలింగులో నుండవలెనను షరతుపైన, వారిలోనిద్దరికి తండ్రియు నొకనికి తాతయునగు నరేశకుమార చంద్రబోసుగారు వారికి ప్రతిపదికి ౫౦౦ రూ పాయలు జామీనుగా చెల్లించిన తరువాత మేజిస్ట్రీటువారు ముగ్గురిని విడుదల చేసెను.

ఇంకను నిద్దరు మాత్రము నిర్బంధములో నున్నారు. ఒకడు ప్రభుత్వోద్యోగియొక్క కొడుకు; మరియొకడు పిల్లవానికి స్నేహితుడు.

రాజకీయఖైదీలను కొంతమందిని మే ౧౭ వ తేదీ శనివారము అలీపూరు జయిలునుండి అండమానుదీవులకు గొనిపోయిరి.

రోహటక్ సమీపమున సబ్ ఇన్స్పెక్టరును తుపాకితో కాల్చి పారిపోయిన ముష్తా అనునతని మే ౧౫ తేదియను రోహటకు పోలీసు సూపరింటెండెంటు ఆరెస్టు చేసెను.

నిషిద్ధపుస్తకము లుంచుకొన్నందులకై ౫ గురు ముసల్మానులును ఇద్దరు హిందువులును బెంగాలు అరాజకోద్యమ నివారణ చట్టముక్రింద మొన్నటివాడు అరెస్టుచేయబడిరి. వారినందరిని నోఖాళీ పట్టాయుద్దకు విచారణకు పంపిరి.

సెంభాగ్ పోలీసుస్టేషను అధికారములో నున్న ఒక గ్రామములో మొన్నటివాడు ఇండ్లసోదా అమితముగా జరిగెను. ఒక ముసల్మానునియింట నిషిద్ధ వ్రాతలు దొరికెను. అతడింటలేనందువల్ల ౧౬ ఏండ్ల వయసుగల యువకుని, తమ్ముని బెంగాలు అరాజకోద్యమ నిర్మూలన చట్టముక్రింద నరెస్టుచేసిరి.

బక్షిరపురములో పార్వతి నియ్యోదు అనునతని మాతాపితృసమేతముగా నరెస్టుచేసిరి. అరాజకోద్యమమునకు సంబంధించిన వ్రాతలు వారియింట్లో దొరికెనట.

మొన్నటివాడు ఇద్దరు చాంద్‌పూరు యువకులరెస్టు చేయబడిరి.

పూనా బాంబుకేసు నాయకుడగు డి. సుంకరుగారు ప్రధాన మేజిస్ట్రీటు కోర్టులో విచారింపబడిరి. వాఙ్మూలము దాఖలుచేసికొనుటకు వాయిదపడలేదు.

టెలిగ్రాఫ్‌తీగ లూరక త్రెంపబడుట, ఎచ్చటబట్టిన అచ్చట బాంబులుండుట ఈపరిస్థితులలో ఆలహాబాదు నగరమునందు ౧౨చోట్ల ఇండ్లను సోదాచేసిరి. నిషిద్ధపువ్రాతలను స్వాధీనపరచుకొనిరి. ఆరుగురిని ఆరెస్టుచేసి తరువాత వదలివేసిరి. ఆరుగురిలో నొకడు పత్రికా విలేఖరి. సోదా సందర్భమున రెండుత్తరములుకూడ దొరికెను.

డార్జిలింగు దురంతపు సందర్భమున ఆరెస్టుచేయబడిన నిర్మలకుమార నాంది అను నతనిని రాజధాని మేజస్ట్రీటు విడుదల చేసెను.

కలకత్తా నగరములో మూడుచోట్ల సోదాచేయుచు ఒక బెంగాలీయువకుని పరీక్షార్థము ఠాణాకు గొనిపోయిరి.

నిషిద్ధకరపత్రము లున్నవను అనుమానముపై ఏలూరు సబ్‌డివిజనలు మేజస్ట్రీటుగారొసంగిన వారంటుపైని ఏలూరు సర్కిలిన్స్పెక్టరు హీరాసింగుగారును ఇతర పోలీసు యుద్యోగులును మొన్నటివాడు శ్రీయుత బసవరాజు శ్రీరంగరాయి ఇంటిని సోదా చేసియుండిరి. సోదాయనంతరము పోలీసువారు కొన్ని కాగితములను తీసికొనిపోయిరి.

గాంధి బహిష్కార అరెస్టు

గాంధి బహిష్కరణ సంఘకార్యదర్శి యగు బడు ఎ. జామనుగారు, "గాంధిబహిష్కారము" అను కరపత్రములు ప్రకటించినందుకు అరెస్టు చేయబడినవారు కేసు పూర్తియగులోపున కరపత్రములు పంచినను షరతుపై రూ ౧౦౦ జామీనుపై విడుదల చేయబడిరి. కేసు మే ౨౨ వ తేదీన విచారణయగును.

ఎంతధనము ఖర్చుచేసినను ప్రాథమిక విద్యాభివృద్ధి సున్న

బెంగాలు రాష్ట్ర స్థితి

రాజకీయ ఆర్థిక కారణములవలన వంగ రాజధానిలో విద్యాభివృద్ధి కుంటుపడినదని మేం౧౨ తారీఖు ప్రకటింపబడిన పంచమ వార్షిక నివేదికవలన స్పష్టమగుచున్నది (౧౯౩౨-౧౯౩౭) అర్థిక దుస్థితి ఈ సంవత్సరములలో హెచ్చెను. శాసనోల్లంఘనోద్యమ మొకవంకను, అరాజకోద్యమ మొకవంకను జెలరేగుటచే గూడ అభివృద్ధికి అభివృద్ధికి ఆటంకము కలిగెను. ఈకాలములో ప్రాథమిక విద్యాసంస్కరణమునకై విశ్వవిద్యాలయ సంస్కరణమునకు చేయబడిన బిల్లులవిషయమై నివేదిక ప్రస్తావించుచు ప్రాథమిక, సెకండరి, విశ్వవిద్యాలయ విద్యలను సమన్వయము చేయుటకు సమయమాసన్నమైనదని తెలుపుచున్నది. ద్రవ్యమెంతవెచ్చించినను ప్రాథమికవిద్యయందు అభివృద్ధి కలుగలేదని నివేదిక తెలుపుచున్నది. పాఠశాలలయందు ప్రావిడెంటుఫండు విషయమున ప్రస్తావన కలదు. దాని నేర్పరచినచో ఉపాధ్యాయుల జీతములు తగ్గునని నివేదిక తెలుపుచున్నది. ఈకాలములో బాలుర ఆరోగ్యము శ్రద్ధగా గమనింపబడెను.

వెనుకబడినవారి పిల్లలసంఖ్యయు, మహమ్మదీయుల సంఖ్యయును స్త్రీలసంఖ్యయును హెచ్చెను. ఈ ౫ సంవత్సరములలో విద్యపై ౨౦౹లక్షలు అనగా ౧౦౦కి ౭-౩సెంటులు మాత్రము హెచ్చెను ఒక సంవత్సరమునకు ౨౧ లక్షలు తగ్గుముఖమాయెను.

మధ్యరాష్ట్రమునకు హైకోర్టు

మధ్యరాష్ట్ర శాసనసభ ఆగస్టు సమావేశమున హైకోర్టు బిల్లు ప్రవేశపెట్టబడునని ప్రభుత్వము వారు ప్రకటనపై తెలియుచున్నది.

హైకోర్టుకు కొంచెము హెచ్చింపు ... ఆమోదమును బడసి చట్టమైన పక్షమున రాష్ట్రమునకు హైకోర్టు ౧౯౩౫ సం॥ జూను నెలకే నెలకొల్పబడునని ప్రభుత్వమువారు భావించుచున్నారు.

బొంబాయిసమ్మెయింకనుతీవ్రము

మే ౧౯ వ తేదివిషయము

బొంబాయిలో మిల్లుపనివాండ్ర సమ్మె యింకను తీవ్రముగానే యున్నది. మే ౧౯ వ తేది సాయంకాలము సుమారు నూరుమంది సమ్మెదారులు ఒకమిల్లువద్దనున్న పోలీసువారిపై రాళ్లురువ్విరి. పోలీసువారి చేతులలో లాఠీలు మాత్రమే యున్నందున వారు ప్రాణరక్షణకై ఒకచెట్టుపొదలో కొన్ని పోయి దాగుకొనిరి. వారువెంటనే యెక్కువపోలీసు సహాయమును పిలిపించుటకు మనుష్యుని పంపిరి. యీలోగా మిల్లునుండి పనివాండ్రు బయటికి వచ్చుచుండగా వెలుపలపడగానే సమ్మెదారులు వారిపైబడి కొట్టసాగిరి. పోలీసువారు తగినంతబలముతో రాగా వారు పారిపోయిరి. సమ్మెదారులు రెండవరోజు కూడ మిల్లులోనికి పోవుచుండ వారిపైబడి కొట్టిరి.

ముందు తేదుల విషయములు

మే ౧౬ వ తేదినాడు నవ మనికెట్టారాయున్న పరిమగ్గరును, కార్మిక నాయకులు పేరయ్యలుగా విర్ధారణ చేయబడి రూ ౨౦౦ జరిమానా విధింపబడెను. శీఘ్ర ప్పీలు ౨౦వ నాడు పోలీసువిమిషనరీ ఆజ్ఞకు విరుద్ధముగా హైకోర్టువకు పోవుటకు యత్నించిరి. వారి కొందరు కార్మికనాయకులు సమ్మెమొదటిరోజులలో అపరాధికారముల క్రింద ఆరెస్టుచేయబడినవారు విచారణలేకయే మరిరెండు నెలలు జైలులో నుంచబడుటకు ఉత్తరువైనది. వీరిని జైలులో పెరుగాని చూచుటకు వీలులేనందున తమ పక్షమును సమర్థించుకొనుటకు సౌకర్యములు పొందవీలులేక నడిపె. సమ్మె ప్రారంభములో ఒకమిల్లులో నౌకరిచేసిన సొండ్ బాబను సమ్మె జరుగుచున్నపుడు మిల్లులో పనిచేయుటకై క్రొత్తవాండ్రను తెచ్చెను. మార్చి ౧౨ వ తేదిన ధ్యాహ్నము ఇది సహింపలేని సమ్మెదారులు ఆ సొండ్ బాబును చంపిరి. మే ౧౬ వ తేదినాడు ఒకమిల్లునద్ద పనివాండ్రకు జీతములిచ్చివేయ వలసినదని గోల పెట్టసాగిరి. ఒక్కసారి వారు మిల్లుకు కోపలా పెట్టిన వాండ్రను త్రోసికొని లోపలికి పోవుట యత్నించుటచే గలభాజరుగుచుండినందువలన పోలీసువారికి పనియెక్కువయ్యెను. తదుపరి మధ్యాహ్నము ౨ గంటలకు మిల్లు యజమానులు మే ౨౫వ తేదినాడు కొన్ని షరతులపై జీతములిచ్చెదమని నోటీసును గేటువద్ద అంటించిరి. దీనితో పనివాండ్రకు తృప్తికలుగలేదు. అందువలన వారికి ఆగ్రహము హెచ్చుమందును. పోలీసువారు యుద్ధగమునుండి పనివాండ్రను వెళ్ళిపొమ్మనిరి. కాని వారువెళ్ళిపోనందున పోలీసులు వారిని త్రోయసాగిరి. ఇంతలో సమ్మెదారుల వైపులనుండి పోలీసులపై రాళ్ళుపడెను. పోలీసులు అందువల్ల విధిలేక తుపాకులను కాల్పవలసి వచ్చెను. ౫ గురికి గాయలయ్యెను. తర్వాత పాయంత్రాలము రెండుచోట్లలో పక్షలలో కాల్పులను నిరసించుచు తీర్మానములు చేయబడెను.

క్రొత్తఢిల్లీలో ఢిల్లీబట్టలమిల్లు యజమానులు పనివాండ్రయెడ ప్రోరము గావించుటచే పనివాండ్రు పనిని నిలిపిరి. సుమారు మూడువందల ఎవరినిగాని లోపలికి పనిచేయుటకు పోనియకుండ మిల్లువద్ద పికెటుచేయసాగిరి పోలీసులువచ్చి కొనిగలభా జరుగలేదు. బొంబాయి ప్రభుత్వమువారు చేసినట్లే ఢిల్లీ ప్రభుత్వమువారును పనివాండ్రకూలిలను తగ్గించుట పనివాండ్రకుమార్చి విచారణజరుపుటకు వుత్తరువు నిచ్చినారు.

శుక్రవారము ౧౮ వ తేది సర్వము శాంతముగా నుండెను. ఆనాటి విశేషమేమనగా మిల్లుయజమానులవైపునుండి కొన్ని కరపత్రములు పనివాండ్రపై దయను సూచించుచు వారిని సమ్మెచాలించమని సలహానిచ్చునవి పంచిపెట్టబడెను పనివాండ్రనాయకులు చేతకానివారని పనివాండ్రను రెచ్చగొట్టుచు ... చేయుటకై బూటకము చేయుబడినవని కార్మిక నాయకులు తలచుచున్నారు. శుక్రవారము నుండి పనివాండ్రు గుంపులుగుంపులుగా మిల్లువద్ద చేరి యితరులను మిల్లులలోనికి పనిచేయుటకై పోవలదని ప్రచారము చేయుచున్నారు. దీనివల్ల కొన్నిమిల్లులు మూతబడెను.

అమెరికాకు రావలసిన బాకీలు

అమెరికాదేశమునకు బ్రిటను, జర్మని, ఫ్రాన్సులనుండి బాకీలు రావలసి యున్నవి. వాటిలో కొంత భాగమునైనను జూను ౧౫ వ తేది లోపుగ చెల్లింపవచ్చునని అమెరికా అంగీకరించినది. జర్మనీదేశము నగదు రూపముగా చెల్లింపలేక సరకు రూపముగా చెల్లించదలచుచున్నది.

సర్ జార్జిస్టేన్లీగారు వైస్రాయి అగుట

మదరాసు గవర్నరుగారగు సర్ జార్జిస్టేన్లీగారు మే ౧౯ వ తేది ౧౧ గంటలకు సిమ్లాలో వైస్రాయిపదవిని చేపట్టి వైస్రాయి భవనములో మహావైభవముతో నివసించుచున్నారు.

సింహళములో, రబ్బరు తేయాకు పంటలు తగ్గుట

తేయాకు రబ్బరు విషయములు క్రిందటి సంవత్సరమునుండియు తీర్పుచేయబడెను. అందువల్ల సింహళములో తేయాకుపంట తగ్గింపబడెను. రబ్బరుపంట తగ్గించుటకై అంతర్జాతీయ ఒడంబడిక జరిగినందున సింహళములో రబ్బరు పంట తగ్గెను.

అందువల్ల ఇండియానుండి సింహళమునకు వచ్చు కూలీల సంఖ్య తగ్గినది. సింహళంలో మద్రాసు ప్రభుత్వమువారి ఏజంటుగా టి. యల్. ఆర్. చంద్రరను ఐ. సి. యస్. గారు ఉన్నారు. ఆయన ఇదివరకుండినంత వచ్చి తేబను కమిషనరుతో మాటాడిరి; వీరి సంప్రతింపులవల్ల సింహళములో కూలీలరేట్లు కొంచెము హెచ్చింపబడగలవనియు ఇండియానుండి కూలీలు కొంచెము హెచ్చుగా సింహళము పోగలరనియు ఆశ.

సంస్థానవార్తలు

మహారాజా జివాజిరావు సింధియా

"స్టేట్స్‌మన్ ఇండియా"లో ఒక బహిరంగలేఖలో గ్వాలియర్ సంస్థానమునందు ఘనతవహించిన మహారాజా జివాజిరావు సింధియా గారు సర్ అప్పాజీరావు షితోల్ సాహెబ్ గారి స్థానమున భూమ్యాదాయశాఖా పాలనమును చేపట్టినందుకు సంతోషము తెలుపబడినది. మహారాజా జివాజిరావు సింధియా గారు కొలది సంవత్సరములలో గ్వాలియరు సింహాసనము నెక్కి రాజ్యభారము నంతయు వహింపనున్నారు. కాబట్టి ఈ ప్రస్తుత అధికార స్వీకారము ముందు రానున్నదానికి జివాజీరావుగారిని తయారుచేయగలదు. ఇతర ప్రభుత్వోద్యోగులతో సమానముగా, తనగౌరవమునకు లోపమని తలచక, జివాజీరావుగారు సామాన్యాధికారము చేపట్టుట వారి నిరాడంబరత్వమును సూచించుచున్నది. కీర్తిశేషులగు వీరితండ్రి మాధవరావుగారుకూడ ఇదేవిధముగ గౌరవభంగమని తలచక సకల పరిపాలనా విషయములందును స్వయముగా శ్రద్ధ జూపెడివారట. జివాజీరావుగారి తల్లియు మంచి విజ్ఞానవతి, పరిపాలనా నైపుణ్యముగల రాణి.

రాంపూరులో ముల్కీల ఘోష

ప్రధానమంత్రి ఇంటివాకిట నిరుద్యోగుల ఉపవాసము

రాంపూరు సంస్థానప్రభువగు ఘనతవహించిన నవాబుగారు ౭ నెలలకాలము యూరపులో సంచారము చేయుటకై సంస్థానము వదలిపెట్టిపోయి రెండు నెలలైనను కాలేదు. వారుపోవునప్పుడు ఖజానా ఖాళీగాయుండెను. సంస్థానమంతయు అతృప్తితో వేడి నిట్టూర్పులను విడుచుచుండెను. ఇటువంటి కష్టపరిస్థితులలో సంస్థానపరిపాలనము, పరిపాలనాసభ, (కౌన్సిల్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్) అను పేరుగల మంత్రివర్గమునకు అప్పగించబడెను; కాని ఈ మంత్రివర్గమునందు ప్రజలకు విశ్వాసమేలేదు. సంస్థానమందలి ఆందోళనను సంతృప్తిపరచునని స్వమత పక్షపాతియగు అబుమహమ్మదువంటి వారలకు అప్పగించబడెను. ఇప్పుడు అబుమహమ్మదు మంత్రివర్గమునకు ఉపాధ్యక్షుడు. రాంపూరులో ఆందోళనకు జనకుడు వీరే, మంత్రివర్గమందు యిప్పటికిని వీరి యభిప్రాయములే ప్రాధాన్యము వహించియున్నవి. మంత్రివర్గమునకు అధ్యక్షుడైన కె. బి. మసుదుల్లా హాసన్ గారు నామకార్థమే. వాస్తవములో మంత్రివర్గమందలి ఇతర సభ్యులతో పాటు అధ్యక్షుడును ఉపాధ్యక్షునిచేతిలో తోలుబొమ్మ.

మంత్రివర్గమువారు సంస్థానములో ప్రజలకు వారిఆస్తియు, జీవితమును, గౌరవమును భద్రముగానున్నవను విశ్వాసము గల్గించుటకుగాని చట్టము ప్రకారము పరిపాలనను జరిపించుటకుగాని నిష్కపటమైన యేర్పాటులను వేటినైనను చేసినారో లేదో సందిగ్ధము. రాంపూరు ప్రభుత్వమువారు "రాంపూరునుగురించిన వాస్తవము" అను పుస్తకమును సంస్థానము యొక్క సరిహద్దులలోపల నిషేధించిరి. అజను చేయుటేకాదు. ఆయినప్పటికిని రాంపూరు పోలీసులు హాఫిజ్ అహమద్ అనువానిని అరెస్టుచేసి అతనివద్దనుండి ఆపుస్తకముయొక్క ఆయా ప్రతులను లాగికొని మూడువారములైనను కాలేదు.

పోయిన మూడు సంవత్సరములలో ఘనతవహించిన నవాబుగారి ప్రభుత్వమువారికి కలిగించిన నష్టములకు పరిహారమిచ్చుటకు మంత్రివర్గమువారు తొందరపడుటయేలేదు. రాంపూరు సంస్థానములోపలను వెలుపలను నిర్బంధితులైయుండు రాజకీయ ఖైదీలను అందరిని విడుదలచేయుటకై రాజ్యప్రకటనమొకటి చేయబడునని అందరును తలంచుచుండిరి కాని ఆ ప్రకటన యింతవరకు చేయబడలేదు. ఏవిధమున జూచినను చట్టమునకు లోబడియేయుండు సంఘమును యేర్పరచినందుకై కొన్ని నెలలక్రిందట ఆనేకులనుండి భారత శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్) యొక్క దఫా ౧౨౪ ననుసరించి స్వతంత్రవర్తనకై జమానతులు తీసుకొనబడెను. ఉపయోగింపబడిన రాజకీయనేరములు నిరాధారములైనను ఈ నిరోధములు ఇంతవరకు విడుదల చేయబడలేదు. నిజముగా చేయబడని నేరములు ఆరోపింపబడుచున్నవి......ఇదివరకు రాంపూరు పోలీసుసూపరింటెండెంటుగాను తహసీల్దారుగాను నుండిన సయ్యద్ హామిద్‌షా శరణార్థులపై దాడుకొన్నవారి సంఘమునకు అధ్యక్షుడగువారి కుమారుడు; యుపిడామవపై భారత శిక్షాస్మృతి దఫా ౧౨౪ ననుసరించి ఒకనేరము సృష్టింపబడినది; ఆ నేరమును రాంపూరు సంస్థానములో విచారించుటకై సంస్థానము వారు ఆయనను బ్రిటిషుయిండియానుండి సంస్థానములోనికి పంపివేయవలసినదని బ్రిటిషు యిండియా ప్రభుత్వమువారిని కోరినారు. మంత్రివర్గము వారి జీవితములో నాల్గవపాలు ఏవిధమైన నిర్మాణ కార్యక్రమము గాని, మరి ఏవిధమైనట్టి ప్రయోజనము గాని లేకయే వ్యర్థమైనది.

ఇప్పుడు రాంపూరులో మనస్సుకు చాలా ఆందోళన కలిగించు సమస్య సంస్థానములో అనేకులను బాధించుచున్న నిరుద్యోగము. వ్యక్తులయొక్క ఆస్తులును, రాజకీయములలో దిగినవారి పింఛన్లును సంపూర్ణముగా సంస్థానముచే వశము చేసికొనబడినవి కాబట్టి సంస్థానప్రజలలో అనేకులనుండి వారికి న్యాయసమ్మతమైన హక్కువంటి జీవనోపాయము హరింపబడినట్లైనది. సంస్థానములో భూమ్యాదాయపద్ధతియందు మార్పుచేత మరికొందరి ఉద్యోగములు ఊడబెరుకబడినవి. ఎంతమంది ఈవిధముగా నిరుద్యోగులైనారో అంతమందియు సంస్థానోద్యోగములలోనుండి తీసివేయబడినారు. ఈ తీసివేయుట విశేషముగా భూమ్యాదాయశాఖలో జరిగినది. శాఖకు అధ్యక్షుడు కె. బి. అబుమహమ్మద్. సున్నీల సంస్థానమగు రాంపూరులో ఈయన షియామతమునకు ఛాంపియను అబుమహమ్మదువంటివారికి ప్రధానస్థానముగల మంత్రివర్గమందు విశ్వాసము లేకపోవుటచేత కలుగు అగ్రహము యొక్క లక్షణములను ప్రజలు జరిగిన ౧౫ రోజులలో ప్రకటించినారు. ఇప్పుడు రాంపూరులో ప్రతివాడును "రాంపూరు రాంపూరి ప్రజలకే" "అహారము" అని ఘోషించుచున్నారు. రాంపూరు సంస్థానములోని వివిధపట్టణములలో నగరములలోను యిప్పుడు సుమారు ౨౦౦౦౦ మంది నిరుద్యోగులుందురు.

పోయిన ఏప్రిలు ౨౩వ తేదినాడు నిరుద్యోగులు ౪౦ మంది మొదటి ట్టుగా కూడి మంత్రి వర్గాధ్యక్షునివద్దకు ఒక ఊరెరింపుగా పోయి జీవనోపాయము నిప్పించుడని కోరిరి. ౨౫వ తేదినాడు ౫౦మందిగల రెండవజట్టు చేరెను. ౨౮ వ తేది నూరుమందిగల మూడవజట్టుపోయెను. ౨౯ వ తేదినాడు నాల్గవజట్టు సైనికశాఖా మంత్రివర్యుడగు మేజర్ డి. బ్రిడ్జి గారివద్దకు పోయెను, మంత్రివర్గాధ్యక్షుడు మంత్రివర్గము తరపున ఏప్రిలు ౩౦వ తేది సమాధానము చెప్పగలరని మాటయిచ్చియుండుటచే ఆరోజు ఉదయము మూడువందలమంది చిన్నవారును పెద్దవారునుకలిసి రాంపూరునగరము దన్నివీధులలోను ఊరేగి మంత్రివర్గాధ్యక్షుని నివాస భవనము ఎదుట వరుసగా నిలుచుండిరి. మంత్రివర్గము యొక్క సమాధానము తృప్తికరముకానందువలన ప్రజలు అధ్యక్షుని యింటివాకిటనే తమకు జీవనము లభించువరకు వాసము చేయుటకు నిశ్చయించుకొనిరి. నిరుద్యోగుల ప్రతినిధులు మంత్రివర్గాధ్యక్షునితోటి సంభాషణలో పరిపాలనాపద్ధతిని పూర్తిగా మార్చవలసిన అవసరమును, సంస్థానమందు ఉద్యోగములలో రాంపూరువారు కానివారిని తీసివేసి రాంపూరివారిని నియోజించవలసిన అవసరమును నొక్కి సూచించిరి.

ఖాస్‌బాగ్ సౌధములో యెలెక్ట్రిక్ పంకాలు తిరుగుచుండ చల్లగా లాఫహారపుబల్లవద్ద మంత్రివర్గాధ్యక్షుడు కూర్చొనియుండెను. వాకిట ఎండలో మలమలమాడుచు మూడు వందలమంది ఆకలిగొన్న నిరుద్యోగులు అల్లాడుచుండిరి. ప్రభుత్వమునందు విశ్వాసము గోల్పోయిన ప్రజలకు తిరిగి విశ్వాసము కలిగించుటకు ఇదేటిమార్గమో ఆదరించులను వారివారియిండ్లకు పంపివేయుటకై పోలీసు సూపరింటెండెంటుగారు పిలిపించబడిరి; ఆయినను లాభములేకపోయెను. అర్ధరాత్రి అయినపిమ్మట ఎంతోసేపటికి రాంపూరు నవాబుగారి సోదరులను విచారించు మంత్రియు మంత్రివర్గమందు ఒక సభ్యుడునగు కల్నల్ నవాబ్‌జాదా ఖాన్ గారు నిరుద్యోగ సమస్యను పరిష్కరించు విషయమును శ్రద్ధతో ఆలోచించవలసినదని మంత్రివర్గమునకు స్వయముగా శిఫారసుచేసెదనని యిచ్చిన హామీ మీద అంతవరకు వారివారియిండ్లకు పోయి మరల శుక్రవారమువరకు వేచియుండవలసినదని హామీయిచ్చిరి.

(స్టేట్స్‌మన్ యిండియా
౧౩ మే ౧౯౩౪)

ఉద్యోగములన్నియు తనవారికే

బాప్నాగారిచేతిలో ఇండూరు సంస్థానము

మహారాజాగారి శాసనముగూడ ఉల్లంఘింపబడుచుండుట

ఇండూరు సంస్థానాధిపతి కొన్ని ౭ నెలలనెలవుపై యూరపులో సంచారము చేయుటకు పోయినతర్వాత పోయిన ఆగస్టు నెలలో, "ఇండూరుప్రభువు సంస్థానోద్యోగములను భర్తీచేయుటకు ప్రారంభించుట: బంధువులకు ఉద్యోగములిచ్చు పద్ధతికి స్వస్తి" అను శీర్షికక్రింద ఒక చిన్న వ్యాసము ప్రకటింపబడియుండెను. బంధువులకు ఉద్యోగములనిచ్చు పక్షపాతపద్ధతి ఇండూరులో ఏవిధముగా ప్రవేశించి నాశముచేసినదో స్టేట్స్‌మన్‌యిండియాపత్రికలో విపులముగా తెలుపబడినది. [చూడుడు: స్టేట్స్‌మన్ ఇండియా, తేది మే ౭, ౧౯౩౪.]

ఇండూరు సంస్థానములో ౧౯౦౩వ సంవత్సరములో ఘనతవహించిన మహారాజా శివాజీరావు హోల్కారుగారు సింహాసనమును వదలినపుడు పరిపాలనాధికారము యావత్తును రాయ్‌బహదూర్ నానక్‌చంద్ అను ఒక డిల్లీబనియా చేతికి వచ్చెను. ౧౯౨౬లో తుకోజీహోల్కారు సింహాసనమును వదలినపుడు యస్.యం. బాప్నా అనువతని చేతిలో రాజ్యాధికారమంతయు చిక్కినది. ఈరెండు పర్యాయములును బంధుపక్షపాతమనునది సర్కారు ఉద్యోగములపై అధికముగా విజృంభించెను.

ఉద్యోగములిచ్చుట, ఒకఉద్యోగమునుండి మరియొక ఉద్యోగమునకు వృద్ధిచేయుట మొదలగునటువంటి విషయములలో రాయ్‌బహదూర్ నానక్‌చంద్ వేలికి అంతులేదు. అతను అధికారస్వీకార మొనర్చగనే డిల్లీనుండి బనియాలు మందలుమందలుగా ఇండూరు సంస్థానము చేరుకొనిరి. దివానగు రాయ్‌బహదూరు నానక్‌చంద్‌యొక్క పినతండ్రికొడుకులు, కొడుకులు, ఇతరబంధువులు, సన్నిహితులు, తెలిసినవారు-ఇటు అనేకులు ఇండూరు సంస్థానములో ఏదోయొక ప్రభుత్వోద్యోగములో చేర్చబడిరి.

ఘనతవహించిన మహారాజా తుకోజీరావు హోల్కారుగారు ౧౯౧౧ నవంబరులో సింహాసనము నధిష్ఠించిరి. మహారాజాగారు మైనరుగానుండినపుడే సంస్థాన పరిపాలన మెట్లు జరుగుచుండినదియు, ప్రజలలో అశాంతి, అతృప్తి ఎట్లు వ్యాపించియుండినదియు వారికి ఎఱుకపఱచబడియేయుండెను. ఒక సందర్భములో క్రొత్తగా యంత్రాలయమును స్థాపించుటకు భూమి గొప్ప కమిషనున్న నానక్‌చంద్ మిత్రులలో ఒకరికి ఈయబడి యుండిన సమాచారమునుగూడ మహారాజాగారికి చిన్నతనమునందే తెలిసియుండెనన్నను. ఇటువంటి పరిస్థితులలో ఆయన యుపూరు బనియాయొకడు ఇండూరు సంస్థానములో మెహిద్పూరుజిల్లా సూబా అధికారిగా చేర్చుకొనబడెను.

మహారాజాగారు సంస్థానములో ఉండినగాని సంస్థానోద్యోగుల నందరిని వెంటనే తీసివేయవలసియుండెను. మొదట కిరాయిసాహెబ్ (అనగా దివానుసాహెబ్) ను తీసివేయవలెను; అతనికి ౧౦౦౦౦ బహుమానము నెలపెన్షను ఇచ్చివేయబడెను. ఇట్లే ఒకరివెంటనొకరు బనియా ఆశ్రితులందరు పంపివేయబడిరి. ఈవిధముగా ౧౯౧౧ తర్వాత ౩ లేక ౪ ఏండ్లలో ఇండూరు సంస్థానములో ఢిల్లీ బనియాల సంఖ్య సుమారు ౭ కు దించబడెను. నానక్‌చందుయొక్క సహాయమును కాంచచున్న ఆయన పినతండ్రి సహాయకులున్న, మరి యిక సమీపపు బంధువులును యిప్పటికిని సంస్థానములోనే ఉద్యోగములను చేయుచున్నారు.

ప్రాప్తి పరిపాలనలో తప్పువచ్చినను ఒప్పువచ్చినను నిందలు జవాబుదారిగా నుండవలసియుండెను. అతనిపైనా సమాధాన మొసగనికో ఉద్యోగమునుండి తీసివేయబడుటకూడ సంభవించుచుండెను. ౧౯౨౨లోనో లేక బహుశా ౧౯౨౧లోని నవంబరునందు ఒకపర్యాయముసంకల్పించినటువంటి మహాసభలో ఏమిరాజ్యాంగమును గూర్చి సంస్కరణలను ఏర్పరిచెను. (అది ఏర్పాటులలోకాక లెండి) ఈ కొన్నిటిలో దివాను అధ్యక్షుడుగా సభ ఏర్పరచబడెను. దీనివల్ల నానక్ చాంద యుద్ధ కోవెన ఇలాగు మనగా తప్పుమైననుజరిగి జవాబు చెప్పవలసి వచ్చినచో న్యాయవాదిని ఎట్టి సభ్యులందరు జవాబుదారిగా నుండవలసివచ్చును. ఇది సమయములో పురాతనకాలమునుండి ఇండూరులో నుండిన "కర్మారీ" అనుపేరు మార్చివేయబడి దానిస్థానము "ప్రైమ్‌మినిస్టర్" (అనగా ప్రధానమంత్రి) అని గంభీరమైన పేరు అమలులోకి తేబడెను.

౧౯౨౬ లో బాప్నాగారు ఇండూరు రాజ్యాధికారము చేపట్టగానే కొందరును, బంధువులును, తెలిసినవారిని సంస్థానోద్యోగముల నిచ్చుపద్ధతిని నానక్‌చందుగారి కంటె ఎక్కువగా విజృంభింపజేసిరి. బాప్నాగారిఅల్లుడు భండారి అనువతడు హైకోర్టులో ప్రాక్టీసుచేసి క్రమముగా తనకు ఎవటి

పై ఉద్యోగములను పొందవలసియుండె అతనికి మొదటనే ఇందూరులో రెండవనగర మేజిస్ట్రేటు పని యొసంగబడెను న్యాయముగానైనచో అతడు మొదట నెలకు రూ॥౨౦౦ల జీతముపై అమీనుగా ఉద్యోగము ప్రారంభించవలసియుండెను, అయినను అతనికంటె ముందుగాకూడ వారి ఎక్కువకాలపు సర్వీసునుబట్టి ఆయుద్యోగమునకు రావలసియుండిన అందరిని త్రోసివేసి అతనికాయుద్యోగ మీయబడెను.

మరియొకరు బాప్నాగారి కుమారుడు కె. యం. బాప్నా సర్కారు నౌకరులను తగ్గించవలసిన అవసరమువచ్చినను రాకున్నను, ఏదోవిధముగా అతనికి ఒకఅధికారపదవి ఈయవలసియుండెను ఇతనికై అసిస్టెంటు యక్సైజు కమిషనరు (సహాయ అబ్కారీనాజం) పదవి నొకదానిని అదివరకులేకున్నను గూడ సృష్టి చేయవలసివచ్చెను బాప్నాగారి అల్లుడు బి. ఏ., కొడుకు యల్. యల్. బి., అల్లునిజీతము నెల ౧కి రూ ౭౦౦ల కొడుకుజీతము నెల ౧కి రూ ౬౫౦ లు సంస్థానములోని పత్రికలన్నియు ఈ అన్యాయపు పక్షపాతమునుగూర్చి పెద్ద గగ్గోలుపెట్టెను బాప్నాగారొక యుక్తినిపన్నిరి, కుమారుని హైకోర్టు రిజిస్ట్రారుగా పనిచేయుటకు పంపుచు రాయబారిగ పంపబడుచున్నాడని ప్రకటించిరి అనగా ఏమనినమాట! అబ్కారీశాఖయొక్క అధ్యక్షుడు ఉద్యోగమునుండి విరమించుకొనగానే మరల ఆపదవికి తనకుమారుని నెలకు రూ ౧౦౦౦ ల జీతముపై పిలిపించవచ్చుననియె దాని అంతరార్థము కొడుకునకు అల్లునికిని అధికారపదవుల నిచ్చుటకై వారికంటె ఎక్కువ సర్వీసున్న, అర్హతయున్నగలవారి ప్రమోషనులు చాలా అన్యాయముగా కాలిక్రింద త్రొక్కి వేయబడెను మరికొంతకాలమునకు బంధువులయెడను మిత్రులయెడను ఉద్యోగములిచ్చు విషయమున అన్యాయముగా పక్షపాతము చూపకుండునట్లు చేయుటకై మహారాజుగారిచ్చిన ఆజ్ఞలను నైతముల్లంఘించి వారికిగొప్ప అధికారపదవులీయబడెను

ప్రధానమంత్రిగారి సంస్కరణముకూడ చాలా వివేచనతో చేయబడినవి మంత్రివర్గ సంస్కరణలో ముఖ్యముగా దృష్టియుంచవలెననే ప్రధానమంత్రి అభిప్రాయముతో ఇతరులకు భేదము సంభవించకుండుట ఇంకను సాధారణముగా మంత్రివర్గమంతయు బనియాలతో నింపబడెను కేవలమాటకు ఎదురు చెప్పువారు ఒకరిద్దరు మంత్రులుమాత్రమే ఇతరకులస్థులుగానుండిరి అందు శాఖామంత్రియగు పొ॥ లాలిజావర్గి, యం. ఏ. యల్. యల్. బి గారు బనియా అయినను అప్పుడప్పుడు సంస్థానక్షేమమునకు విరుద్ధమైనవని వారు దృఢముగాతోచిన సూచనలకు తావామోదించక యుద్యమాలు చేయకుండుట తటస్థించుచుండెను. తుదకు ఈయన నిధి లేక తనపదవికి రాజీనామా నీయవలసివచ్చెను.

ఇంక వివిధశాఖలలో సంస్కరణములు [illegible] సంస్థానపాలనమందు ఆయున్న పట్టులనదగు అధికారపదవు లేవిగలవో వాటిలో అన్నింటిలో బాప్నాగారు తమవారినే నియోగించుచుండిరి బాప్నాగారికి [illegible] ఉద్యోగములు [illegible] బాప్నాగారివద్ద సర్వీసులో [illegible] సంస్థానముయొక్క [illegible] సంస్థానములో నందరికని రాజ్యాధికారము [illegible] ఒక్క బాప్నాగారిచేతిలోనే కేంద్రీభూతమై [illegible] నేటవెల్లడయ్యెను

తిమసింహుడు రాజ్య మేలుచున్నాడు [illegible] సంస్థానము వెలుపలనుండి పలువురు బనియాలు సంస్థానములో అధికారపదవులను సంపాదించుటకై గగ్గోలు పెట్టుచుండిరి [illegible] కన్హయ్యలాల్ సంఘలాల్ భండారిని [illegible] ఒకదూకాణము ఇతడు ౧౯౧౯ నుండి ౨౩ వరకు [illegible]

[illegible]

నాటికి ౪౦ వంతునకు సర్కారువారికి కట్టవలసిన భాగము తగ్గింపబడెను మహారాజాగారి ఆజ్ఞకు విరుద్ధముగా సిట్లుజరిగెను. కన్హయ్యలాలు మిల్లులో బంధువులకు, స్నేహితులకు పెద్దపెద్దజీతములపై ఉద్యోగములిచ్చెను మిల్లువారొకై కొనబడు వస్తువులన్నిటిపై తానున్ను తనకులోచినంత కమిషను గైకొను చుండెను ఈ విధముగా సంస్థానమునకు మిల్లువల్ల లాభములేకుండా చేయబడెను ఒక సంవత్సరము రూ ౫౩౬౦౦౦ లు లాభమురాగా కన్హయ్యలాలు అకౌంటు జనరలు ఆక్షేపణకుకూడ ఎదురుతిరిగి అలాభము తనకురావలసినదని చెప్పి అపహరించెను.

(సశేషము)

మైసూరులో మహారాజా బహద్దర్ గారు

హైదరాబాదు యువరాజుతల్లియు, మహారాజా సర్ కృష్ణప్రసాదు బహద్దరు గారును మైసూరునకు వచ్చిరి జూను నెలలో బికనీరు మహారాజాగారి యందు కొంతకాలమిచ్చట గడుపుదురు

గ్వాలియరులో శారదాచట్టము

గ్వాలియరు సంస్థాన ప్రభుత్వమువారు యిటీవలనే బాల్య వివాహములను నిరోధించుటకు శారదాచట్టమువంటి చట్టము గావించిరి

వింతలు, విశేషములు

ఎక్కువమంది బిడ్డలనుకన్న స్త్రీకి ధనము

వింత వీలునామా

టొరెంటోలో ఒకస్త్రీడు ౧౯౨౬—౧౯౩౬ సంవత్సరము లవమధ్య ఎక్కువమంది బిడ్డలను కన్న స్త్రీకి కొన్నివందల పౌను లీయవలయునని వీలునామా వ్రాసెను. [illegible] అనునామెకు ఇదివరకే ౧౪ మంది బిడ్డలున్నారు ౧౯౨౬ తరువాత ౧౦ మంది పుట్టిరి ఇప్పుడు ౨౨ మందిబిడ్డలు కనుక వీలునామా లోని ధనము ఆమెకీయబడెను

వింతసన్మానములు

టిబెటు దేశములో క్రొత్తగా ఎవరైనను పెద్దలుకనబడినచో ఆదేశీయుడు తన కుడిచేతితో కుడిచెవిని పట్టుకొని నోరుతెరచి నాలుకను చూపవలెనట ఇది ఆదేశములో మర్యాదయట

తలక్రిందుగా విమానము నడుపుట

కోన్సాసులో మిలోబక్కమను అను వైమానికుడు విమానమును తలక్రిందుగా నడుపువారిలో మహాసమర్థుడు, లాస్ యేంజిల్సునుండి ఇతడు న్యూయార్కుకు—౨౦౦౦ మైళ్లదూరము విమానమును తలక్రిందుగా నడుపుటకు నిశ్చయించినాడు ఇదివరకు విమానమును నాలుగుగంటల ఆరునిమిషములు వికృతముగా నడిపించెను

సముద్రములో నివసించు పక్షులు

[illegible] ఎప్పుడును [illegible] లోనే [illegible] ఇతరవేళలలో [illegible] దగ్గర [illegible] సముద్రములో నివసించు [illegible] ఒక [illegible] శాస్త్రి ను చెప్పినట్లు చెప్పుచున్నాడు

౧౫ యేండ్లబాలుడు విమానము నడుపుట

ఫిరోజాపూరు సివిలు సర్జనగు కల్నల్ బ్రౌనుగారి కుమారుడు లాహోరు ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించుచుండెను. ఇతని వయస్సు ౧౫ సంవత్సరములు. మే ౧౬ వ తేది సాయంకాలము ఇతడు వైమానిక సంఘమువారి విమానము నడుపుచు ౨౦ నిమిషములు విహారముచేసివచ్చెను భారతదేశమున విమానము నడిపినవారిలో కెల్ల బహుశా ఇతడే చిన్నవాడు కావచ్చును

మనుష్య శరీరములో వివిధ లోహములు

మనుష్యుని శరీరమునందు అనేకములైన లోహములు గలవని ఫ్రాన్సు దేశస్థుడు, డాక్టరు బెర్ట్రాండుగారు కనిపెట్టినారు పాలుత్రాగు శిశువుయొక్క శరీరములో ఈ తినాగము తగ్గగానే ఆశిశువు పాలుత్రాగుట మానివేయును తరువాత అన్నము తినుట ప్రారంభించగానే ఈ తినాగము క్రమముగా శరీరమందు వృద్ధియగును మనుష్యుని గుండెలో రాగి, వెండి అల్యూమినియం ఈలోహములు కొద్దికొద్దిగాగలవు ఆహారము జీర్ణమగుటకు అల్యూమినియము చాల ఖర్చగును ఊపిరితిత్తులు, మూత్రపిండము, అడ్రినల గ్లాండు — ఈ అవయవములలోగూడ అల్యూమినియము కలదు మెదడులో తగరము కలదట ఊపిరితిత్తులలో టిటానియం అను లోహమువిశేషముగానున్నదట అక్కడినుండి అది శరీరమున కంతయు అందజేయబడును శరీరములో సంబటను యినుము, దానితరువాత రాగి దానితరువాత వెండి ఒకదానికంటె నొకటి తక్కువగా నున్నవట

౧౭ సార్లు భూప్రదక్షిణము

పీనియరు అర్నాల్డో గిస్పొలాఅను ఇటలీ దేశస్థుడు ౧౭సార్లు భూప్రదక్షిణము చేసెను ఇతడిప్పుడు బొంబాయి చేరెను ఇతడు ఇటలీలో పత్రికా సంపాదకుడుగా ౩౦ సం॥రములు పనిచేసెను అనేకమార్లు సముద్రంమీద, రైలుమీద ప్రయాణంచేసి విసిగివేసారి మెట్టమార్గముమీద కొండలు ఎడారులగుండ కంచరగాడిదలమీద ప్రయాణము చేయుచున్నాడు రష్యా అఫ్ఘనిస్థానంమీదుగా ఇండియాకు వచ్చెను

క్రైస్తవ పాదిరిగుడిలో దయ్యాల చిందులు

తిన్నవల్లిజిల్లాలో నాగర్కోయిలకు సమీపంలో కుదువదీఅను గ్రామములో రోమనుకాథలిక క్రైస్తవుల ప్రార్థన గుడియున్నది ఆగ్రామంలో క్రైస్తవులే విస్తారంగావున్నారు ఆగ్రామంలో కొంతకాలమునుంచి చిన్నచిన్న ఆడపిల్లలకు దయ్యాలు ఆవేశిస్తున్నాయి ఇది సాయంకాలం [illegible] ది ఆవేశించగానే ఆపిల్లలు గుంపుగా గుడిలోకి పరుగెత్తి (అంథోనిస్వామి) అని అరుస్తూ తలలు త్రిప్పుతూ ఒక గంటసేపు దింగులూగుతారు తరువాత యేదో గొణుగుతారు వెంటనే క్రిందపడి దొర్లుతారు తరువాత వాళ్లకు స్మృతివచ్చి పోతుంది ఇదివరకు చిన్నపిల్లలకుమాత్రమే ఆవేశం వస్తూవుండేది ఇప్పుడు స్త్రీలలో పదుమూడేళ్లలకు పెదవాళ్లకుగూడ ఆవేశంవచ్చి వాళ్లుకూడ యీలాగే చేస్తున్నారు

మే ౧౦నాడు పోలీసువారక్కడికి వెళ్లారు కాని ఇది మతసంబంధమైన విషయము [illegible] ప్రజలుచెప్పితే పోలీసువారు వెళ్లిపోయినారు ఆగ్రామానికి దగ్గరగానున్న రాజపురాములో గూడ ౧౭గురు చిన్నపిల్లలకు యీలాటి ఆవేశము వచ్చిందని యిపుడు వార్తవచ్చినది

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy